
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States




శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున దేవస్థానం లో దర్శనం చేసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు -(శ్రీశైలం,నవంబర్ 9 (వార్తాప్రభ) :


సంపుటి : 23 | సంచిక : 224 | ది. 10-11-2024 | విజయవాడ | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


# నవ ఆవిష్కరణలతోనే సంపద సృష్టి

**సీ-ప్లేన్ డెమో లాంచ్ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

- పేదరిక నిర్మూలనకూ, సంక్షేమ పథకాల సుస్థిర అమలుకూ బాటలు.
- సీ-ప్లేన్ సౌకర్యంతో రవాణాతో పాటు పర్యాటక రంగంలోనూ విప్లవాత్మక మార్పులు.
- సీ-ప్లేన్ ప్రయాణం సరికొత్త అనుభూతినిస్తుంది.
- పర్యాటక రంగ అభివృద్ధితో లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు.
- ఎన్ని కష్టాలున్నప్పటికీ వాటన్నింటినీ అధిగమించి.. ఏపీ బ్రాండ్‌కు పునర్వైభవం తెస్తాం.
- రాష్ట్రాన్ని నెం.1గా నిలబెట్టేవరకు నిద్రపోము.
- డీప్ టెక్నాలజీని అడాప్ట్ చేసుకుంటే ప్రపంచానికి సేవలు అందించే అవకాశం.
- రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి ప్రత్యేక విధానంతో కృషి.
- రాష్ట్రంలో లా అండర్ ఆర్డర్ సమస్య ఉంటే టూరిజం రాదు.
- ప్రశాంతమైన వాతావరణం ఉంటే ఆ ప్రశాంత వాతావరణం కోసం ప్రపంచం మొత్తం వచ్చే పరిస్థితి వస్తుంది.
- పరిశ్రమలూ వస్తాయి.. మన భవిష్యత్తు బాగుంటుంది.







**విజయవాడ,నవంబర్ 9 (వార్తాప్రభ) :** నవ ఆవిష్కరణలతోనే సంపద సృష్టి సాధ్యపడుతుందని.. తద్వారా పేదరిక నిర్మూలనకూ, సంక్షేమ పథకాల సుస్థిర అమలుకు వీలవుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సీ-ప్లేన్ సౌకర్యంతో రవాణాతో పాటు పర్యాటక రంగంలోనూ విప్లవాత్మక మార్పులతో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. ఎన్ని కష్టాలున్నా రాష్ట్రాన్ని నెం.1గా నిలబెట్టే వరకు నిద్రపోకుండా పనిచేస్తామని పునరుద్ఘాటించారు. వీలైనంత తొందరగా అనుకున్న ప్రగతిని సాధించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నాను. ఇప్పుడు నాలుగోసారి ముఖ్యమంత్రి పదవిలో ఉన్నాను. మూడుసార్లూ ఎప్పుడూ ఇంత కష్టమనిపించలేదు. ఈసారి మాత్రం విధ్వంసం అయిన వ్యవస్థను బాగుచేయడానికి చాలా సమస్యలున్నా విడవకుండా పరిపాలనను గాడిలో పెట్టేబాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుంది.. అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం విజయవాడ పున్నమి ఘాట్ వద్ద సీ-ప్లేన్ డెమో లాంచ్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు.

**కేంద్రం సహకారంతో స్వయంకృషితో రాష్ట్రాన్ని నెం.1గా నిలబెడతాం:** ఆంధ్రప్రదేశ్ అంటే నిన్నటి వరకు అపహేళనగా చూసేవారు. ఎక్కడచూసినా గుంతలే ఉంటాయి.. పట్టణాల్లో ఎక్కడచూసినా చెత్తే.. అంటూ హేళనచేసే పరిస్థితి ఉండేది. ఇలాంటి పరిస్థితుల్ని చక్కదిద్ది ఏపీని మళ్లీ నెం.1గా నిలిపే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని రాష్ట్రంలోని యువతకు, మేధావులకు తెలియజేస్తున్నాను. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 93 శాతం స్ట్రైకింగ్ రేటుతో గెలిపించారు. రాష్ట్రాన్ని నిలబెట్టినందుకు అందరికీ ధన్యవాదాలు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని ఇప్పుడిప్పుడే బయటకు తీసుకొస్తున్నాం. దీనికి కొంత సమయం పడుతుంది. కేంద్రం సహకారంతో, స్వయం కృషితో పనిచేసి రాష్ట్రాన్ని నెం.1గా నిలబెడతానని హామీ ఇస్తున్నాను.

**సీ-ప్లేన్ వినూత్న అవకాశం:** రాష్ట్రాన్ని ప్రమోట్ చేయడానికి, రాష్ట్రంలో ఆర్థిక కార్యకలాపాలు పెంచడానికి, ఉపాధి, ఉద్యోగావకాశాలు సృష్టించడానికి అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలనూ ఉపయోగించుకోవాల్సిన అవసరముందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అభివృద్ధి జరగాలి.. సంపద సృష్టి జరగాలి.. అప్పుడే ఆదాయం పెరుగుతుంది. ఆదాయం పెరిగితే ఆ ఆదాయాన్ని పేదరిక నిర్మూలన కోసం సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టేందుకు అవకాశముంటుంది. అసలు సంపదే లేకుంటే అప్పులు చేసి అరకొర సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తే అది శాశ్వతం కాదు. ఇదే మాట అప్పుడూ చెప్పాను. ఇప్పుడూ అదే చెబుతున్నాను. నేటి ఆధునిక టెక్నాలజీని పూర్తిగా వినియోగించుకొని జీరో పావర్టీకి కృషిచేసి.. పేదలను కూడా పైకి తీసుకురావొచ్చు. ఒక ప్రభుత్వ విధానం వల్ల ప్రస్తుత తరాలతో పాటు భావితరాల భవిష్యత్తును మార్చేందుకు అవకాశముంటుంది. 25 ఏళ్ల ముందే నేను ఐటీని ప్రమోట్ చేశాను. దీనివల్ల అమెరికాలో అత్యధిక తలసరి ఆదాయం భారతీయులకొస్తోంది. అందులో ఎక్కువగా తెలుగువారున్నారు. అమెరికాలోని భారతీయుల తలసరి ఆదాయం 1,20,000 డాలర్లు కాగా.. అమెరికాలోని అమెరికన్ల తలసరి ఆదాయం 60 వేల డాలర్లు. ఆంధ్రప్రదేశ్‌లో చూస్తే తలసరి ఆదాయం 3 వేల డాలర్లు. ఈ పరిస్థితిని అధిగమించడానికి అమెరికాలో ఉన్నా.. విజయవాడలో ఉన్నా ఆదాయం పెంచేందుకు ప్రయత్నిస్తున్నా. అర్థం చేసుకొని ముందుకొస్తే ఆకాశమే హద్దుగా అభివృద్ధికి ఈ ప్రభుత్వం అవకాశాలు ఇస్తుందని అన్నారు.

**రాబోయే రోజుల్లో సీ-ప్లేన్‌తో ఎక్కడికక్కడ రవాణా సదుపాయాలు:** ప్రధాని నరేంద్ర మోదీగారుకూడా సీ-ప్లేన్ అభివృద్ధికి ముందుకొచ్చారని ముఖ్యమంత్రి వెల్లడించారు. నేనూ ప్రయత్నం చేశాను. మామూలుగా విమాన ఛార్జీలు ఎంతుంటాయో అదే విధంగా సీ-ప్లేన్ ఛార్జీలు కూడా ఉండే స్థాయికి తేగలిగితే ఈ రంగానికి మంచి భవిష్యత్తు ఉంటుంది.

# మహారాష్ట్రలో రేవంత్ చెప్పేవన్నీ అబద్ధాలే

- 6 గ్యారంటీల అమలుపై తెలంగాణలో పాదయాత్ర చేసే దమ్ముందా?
- నక్సలైట్ల భావజాలమున్న వాళ్లకు విద్యా కమిషన్ లో చోటు కల్పిస్తారా?
- కాంగ్రెసోళ్లను కూడా నక్సలైట్లు దారుణంగటా చంపిన విషయం మర్చిపోయారా?
- జనం కష్టాల్లో ఉన్నా ఫాంహౌజ్ కే పరిమితమైనోడిని లీడర్ గా గుర్తిస్తారా?
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్
- కరీంనగర్ లో కార్యకర్తలతో కలిసి 'జితేందర్ రెడ్డి' సినిమాను వీక్షించిన కేంద్ర మంత్రి
- సినిమా యూనిట్ ను అభినందించిన బండి సంజయ్



**కరీంనగర్,నవంబర్ 9 (వార్తాప్రభ) :** తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహారాష్ట్రకు పోయి పచ్చి అబద్దాలు వల్లిస్తున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. ప్రజలకిచ్చిన హామీల అమలు, రుణమాఫీ, 6 గ్యారంటీలపై తెలంగాణలో ప్రజలకు వివరిస్తూ పాదయాత్ర చేసే దమ్ముందా? అని ప్రశ్నించారు. నక్సలైట్ల భావజాలమున్న వాళ్లకు విద్యా కమిషన్ లో చోటు కల్పించి సభ్య సమాజానికి ఏ సంకేతాలు పంపుతున్నారని నిలదీశారు. ఆనాడు నక్సలైట్లను కాంగ్రెస్ నాయకులను కూడా దారుణంగా చంపిన విషయం మర్చిపోయారా? అని ప్రశ్నించారు. ఈరోజు కరీంనగర్ లోని మమతా థియేటర్ లో బీజేపీ కార్యకర్తలు, ఏబీవీపీ నాయకులతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ 'జితేందర్ రెడ్డి' సినిమాను వీక్షించారు. ఈ సందర్భంగా తనను కలిసిన సినిమా హీరో రాకేశ్ వర్రె, దర్శక, నిర్మాతలు, సినిమా యూనిట్ సభ్యులను అభినందించారు. అనంతరం వారితో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఎవరేమన్నారంటే.. టైగర్ జితేందర్ రెడ్డి మూవీని చూసే అవకాశం కలిగింది. నేను చిన్నప్పుడు చదువుకునే సమయంలో దేశం కోసం బలిదానాలు చేసిన ఏబీవీపీ విద్యార్థుల చరిత్రను తెలుసుకున్న. వాళ్ల త్యాగాలు వృధా కాకుండా దేశం కోసం పనిచేయాలని నేను కూడా ఏబీవీపీలో పనిచేసి రాజకీయాల్లోకి వచ్చిన. ఆనాడు ఒక్క కార్యకర్త బలిదానమైతే... వందల మంది కార్యకర్తలు పుట్టుకొచ్చారు. జితేందర్ రెడ్డి బలిదానంతో వేలాది మంది పుట్టుకొచ్చారు. నక్సలైట్లు చంపుతారని తెలిసినా ఏనాడూ ఏ కార్యకర్త భయపడలేదు. నమ్మిన సిద్ధాంతం, ధర్మం కోసం పోరాడిన చరిత్ర ఏబీవీపీదే. దేశంలో ఏ నాయకులు జాతీయ జెండా కోసం బలిదానం కాలేదు... జాతీయ జెండా కోసం బలిదానమైన వ్యక్తులు మిలటరీ సైనికులు. ఏబీవీపీ కార్యకర్తలు మాత్రమే. జితేందర్ రెడ్డి బాడీలో బుల్లెట్లు దిగిన తరువాత 'భారత్ మాతాకీ జై' నినాదం. అంత గొప్ప వ్యక్తి చరిత్రను సినిమాగా నిర్మించడం గొప్ప విషయం. జితేందర్ రెడ్డి డెడ్ బాడీని పోస్ట్ మార్టం చేస్తే రక్తం కంటే బుల్లెట్లే ఎక్కువ బయటపడ్డాయని ఆనాడు డాక్టర్లు చెప్పారంటే... అర్థం చేసుకోండి. ఆనాడు జితేందర్ రెడ్డి, సామ జగన్ మోహన్ రెడ్డి, మధుసూదన్ గౌడ్, జయానంద్ మాదిరిగా వేలాది మంది కార్యకర్తలు ప్రాణత్యాగం చేశారు. రవీందర్ రెడ్డి చొరవ, మంచి ఆలోచనవల్ల ఇయాళ జితేందర్ రెడ్డి చరిత్రను కళ్లకు కట్టినట్లు చూపడం అదృష్టంగా భావిస్తున్నాం. అనేక కార్యకర్తలకు, ప్రజలకు స్ఫూర్తినిచ్చే సినిమా. ప్రతి ఒక్కరూ జితేందర్ రెడ్డి మాదిరిగా దేశం కోసం, ధర్మం కోసం పోరాడేందుకు సిద్ధంగా ఉన్నారు. జితేందర్ రెడ్డి స్ఫూర్తితోనే మాలాంటి ఎందరో కార్యకర్తలుగా మారి పోరాటాలు చేస్తున్నారు. మంచి ఆలోచనలున్న ప్రతి ఒక్కరూ, దేశం కోసం, ధర్మం కోసం పనిచేస్తున్న వాళ్లంతా జితేందర్ రెడ్డి సినిమాను చూడాలని కోరుతున్నా. సినిమాలో నటించిన ప్రతి ఒక్కరికీ, టెక్నీషియన్లకు జాతీయవాదులందరి తరపున క్రుతజతలు తెలియజేస్తున్నా. దురదృష్టవశాత్తు కాంగ్రెస్ ప్రభుత్వం ఇయాళ మావోయిస్టు భావజాలమున్న వాళ్లకు విద్యా కమిషన్ లో చోటు కల్పించడం సిగ్గు చేటు. నక్సలైట్ భావజాలమున్న వారివల్లే ఎంతో మంది జితేందర్ రెడ్డి లాంటోళ్లు చనిపోయారు. మరి రేవంత్ రెడ్డి సర్కార్ ఏ సంకేతాలు పంపుతోంది? నక్సలైట్ల చేతిలో కాంగ్రెస్ కార్యకర్తలు కూడా బలైపోయారు.

# రోడ్డు ప్రమాదాల సమయంలో పోలీసులు బాధ్యతగా వ్యవహరించండి

- కాకినాడ జిల్లా రోడ్డు ప్రమాద ఘటనలో ఇద్దరు విద్యార్థులు చనిపోతే పోలీసుల తీరు బాధితులకు మనస్తాపం కలిగించింది
- ఇంతటి బాధలోనూ రేవంత్ తల్లిదండ్రులు అవయవదానం చేయడం కదిలించింది
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- మృతుల కుటుంబాలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరామర్శ
- పోలీసుల తరపున ఆ కుటుంబాలకు క్షమాపణ... సొంత ట్రస్ట్ నుంచి రూ. 2 లక్షల చొప్పున ఆర్థిక సాయం



**విజయవాడ, నవంబర్ 9 (వార్తాప్రభ) :** రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో బాధ్యతగా ప్రవర్తించాల్సిన పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. పోలీసులు బాధ్యతగా పని చేయకపోతే వారు చేసిన తప్పులు కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తాయన్నారు. ఇటీవల కాకినాడ జిల్లా తుని సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు మృతి చెందగా, ఈ వ్యవహారంలో పోలీసులు ప్రవర్తించిన తీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రమాదం గురించి ఫిర్యాదు చేయడానికి వెళ్లిన బాధితుల తల్లిదండ్రులను పోలీసులు వ్యవహరించిన తీరు ఆ కుటుంబాలకు తీవ్ర మనస్తాపానికి గురి చేసిందని తెలిపారు. శనివారం మంగళగిరిలోని ఉపముఖ్యమంత్రి వారి క్యాంపు కార్యాలయంలో ఇటీవల తుని సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన భీమవరం ప్రాంతానికి చెందిన పోలిశెట్టి రేవంత్ శ్రీమురహరి, విజయవాడకు చెందిన నాదెండ్ల నిరంజన్ ల కుటుంబ సభ్యులను పవన్ కళ్యాణ్ పరామర్శించారు. ప్రమాద వివరాలు తెలుసుకుని చలించిపోయారు. మృతుల కుటుంబాలకు తన ట్రస్ట్ 'పవన్ కళ్యాణ్ లెర్నింగ్ సెంటర్ ఫర్ హ్యూమన్ ఎక్సలెన్స్' నుంచి రూ. 2 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... "ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం చెందిన విషయం బాధించింది. ప్రమాదంపై ఫిర్యాదు చేసేందుకు వారి తల్లిదండ్రులు సమీపంలోని పోలీస్ స్టేషన్ కి వెళ్లగా అక్కడ అధికారులు ప్రవర్తించిన తీరు సరిగా లేదని తెలిసింది. కనీసం సమాధానం చెప్పకపోగా పోలీసులు మాట్లాడిన తీరు బాగాలేదు. రోడ్డు ప్రమాదంలో బిడ్డలను కోల్పోయిన తల్లిదండ్రుల బాధ తీవ్రమైనది. అంతటి కష్టాన్ని దిగమింగుకున్నారు. ఇద్దరు విద్యార్థుల్లో శ్రీ రేవంత్ బ్రెయిన్ డెడ్ అయితే... ఆయన తల్లిదండ్రులు అవయవదానం చేయడం నన్ను కదిలించింది. అయితే పోలీసులు ప్రమాదానికి కారణం అయిన డ్రైవర్ పై ఎలాంటి కేసులు పెట్టలేదని తెలిసింది. కారులో ప్రయాణిస్తున్న వైద్యుడు కూడా బాధ్యతగా వ్యవహరించకపోవడం దారుణం.

# ఏజెన్సీలో నాటుసారాయి తయారీపై ఉక్కుపాదం

- రాష్ట్ర అబ్కారీ, మద్య నిషేద శాఖ సంచాలకులు నిషాంత్ కుమార్
- చెక్ పోస్టులను పటిష్ట పరిచి, సరిహద్దులలో విజిలెన్స్ నిఘా పెంపు
- ఎంఆర్ పి ఉల్లంఘనకు పాల్పడితే షాపుల లైసెన్సు రద్దు



**ఏలూరు, నవంబర్ 9 (వార్తాప్రభ) :** ఏజెన్సీ ప్రాంతంలో నిషేదిత నాటు సారాయి తయారీ పట్ల కఠిన నియంత్రణ పాటించాలని రాష్ట్ర అబ్కారీ, మద్య నిషేద శాఖ సంచాలకులు నిషాంత్ కుమార్ ఆదేశించారు. నూతన మద్యం విధానం మేరకు ఎట్టి పరిస్థితులలో నాటు సారా వినియోగాన్ని సహించే ప్రసక్తే లేదన్నారు. శనివారం రాష్ట్రంలోని ఏలూరు డిపో , జంగారెడ్డి గూడెం అబ్కారీ స్టేషన్లను నిషాంత్ కుమార్ అకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా అయా ప్రాంతాలలో మీడియాతో మాట్టాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా అన్ని రకాల బ్రాండ్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా రూ.99కి క్వార్టర్ బాటిల్ నాణ్యమైన మద్యం తగినంత సరఫరా చేస్తున్నామని నిషాంత్ కుమార్ వివరించారు. తెలంగాణ సరిహద్దులలోని చెక్ పోస్టులను మరింత పటిష్ట పరుస్తున్నాని, సరిహద్దులలో విజిలెన్స్ నిఘాను పెంచామని స్పష్టం చేసారు. సరి:హద్దులలో మరింత అప్రమత్తత ఉండాలని అబ్కారీ అధికారులను ఆదేశించారు. తన పరిశీలనలో ఎక్కడా గరిష్ట చిల్లర ధర ఉల్లంఘనలు ఎదురుకాలేదని , ఎవరైనా ఇందుకు భిన్నంగా అధిక ధరలకు మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మారిన నిబంధనల మేరకు ఎంఆర్పి పాటించకపోతే ఒక సారి మాత్రమే జరిమానాకు అవకాశం ఉందని, రెండో సారి షాపు లైసెన్సును రద్దు చేస్తామని పేర్కొన్నారు. బెల్టు ఫాపులను సైతం అంగీకరించబోమని నిబంధనలకు భిన్నంగా జరిగే ఏ వ్యవహారాన్ని ఉపక్షించ వద్దని ముఖ్యమంత్రి స్పష్టమైన అదేశాలు జారీ చేసారని నిషాంత్ కుమార్ తెలిపారు. వివిధ కేసులలో సీజ్ చేసిన వాహనాలతో స్టేషన్ ప్రాంగణం నిండిపోగా, వాటిని నిబంధనల ప్రకారం తరలించటానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేసి అబ్కారీ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉండాలని అదేశించామన్నారు.

# అగ్ర స్థానంలో ఆంధ్రప్రదేశ్

- అందుకు నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, కూటమి ప్రభుత్వంకు ఆ దేవ దేవుడి ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరుకున్నా.
- రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి



**తిరుమల, నవంబర్ 9 (వార్తాప్రభ) :** శ్రీవారి భక్తులకు మెరుగైన సౌకర్యాలు, సేవలు కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక టీటీడీ తీసుకున్న చర్యల వలన అందుతున్నాయని, ప్రభుత్వానికి ఆ దేవ దేవుని అండ దండలు ఆశీస్సులు ఉండాలని కోరుకున్నాను అని ఆం.ప్ర రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. నేటి శనివారం ఉదయం ప్రాతః కాల సమయంలో తిరుమల శ్రీవారిని గృహ నిర్మాణ శాఖ మరియు సమాచార పౌర సంబంధాల శాఖామాత్యులు దర్శించుకున్నారు. ముందుగా ధ్వజ స్తంభానికి మొక్కులు చెల్లించుకుని శ్రీవారిని దర్శించుకున్న అనంతరం మంత్రికి రంగనాయక మండపం నందు వేద పండితులు ఆశీర్వచనం పలికారు. దర్శన అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మంత్రి మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో తిరుమల శ్రీవారిని దర్శించుకోవడం జరిగిందని, అన్ని వసతులు మెరుగుపడినట్లు తెలుస్తోందని అన్నారు. కొంతమంది భక్తులతో మాట్లాడినప్పుడు వారు దర్శనం ఏర్పాట్లు, ప్రసాదము, అన్న ప్రసాదము, వసతి తదితర ఏర్పాట్లలో టీటీడీ మరియు కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యల పట్ల భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో అన్ని విధాల వెనుకబడ్డ మన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించి దేశంలోనే మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలపడానికి నిరంతరం కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఆ దేవ దేవుడి ఆశీస్సులు మెండుగా ఉండాలని శ్రీవారిని కోరుకున్నాను అని తెలిపారు. అలాగే ప్రజలకు, అన్ని విధాలా సిరి సంపదలను ఆయు ఆరోగ్యాలను ప్రసాదించాలని కోరుకున్నానని మంత్రి తెలిపారు.

# కలెక్టర్లు ఎన్యూమరేటర్లతో విస్తృతంగా మాట్లాడాలి

- మంత్రులు, ఎమ్మెల్యేలకు సమాచారం ఇవ్వండి
- దేశం మొత్తం తెలంగాణను గమనిస్తుంది
- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వీడియో కాన్ఫరెన్స్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్,నవంబర్ 9 (వార్తాప్రభ) :** హౌస్ లిస్టింగ్ పూర్తిచేసుకుని నేటి నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో కలెక్టర్లు ఎన్యూమరేటర్లతో విస్తృతంగా మాట్లాడాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై ఉన్నతాధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఆయన మాట్లాడారు. నేటి నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజల నుంచి అనేక సందేహాలు వ్యక్తమవుతుంటాయి, కలెక్టర్లు ఎన్యూమరేటర్లతో ఎప్పటికప్పుడు మాట్లాడితే ప్రజల సందేహాలు ఏంటో వెను వెంటనే తెలుసుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. ప్రజల సందేహాలను కలెక్టర్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి ప్రజల అనుమానాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని ఆదేశించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ఎక్కువ సార్లు సర్వేలో భాగస్వాములు అయ్యేలా చూడాలని అధికారులను కోరారు. సమగ్ర కుటుంబ సర్వే చాలా పెద్ద కార్యక్రమం, ఇలాంటి కార్యక్రమాన్ని ఇప్పటివరకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకెళుతున్న అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. క్వశ్చనీర్ పకడ్బందీగా రూపొందించారు, ఎనిమరేటర్లకు బాగా శిక్షణ ఇచ్చారు, హౌస్ లిస్ట్ కూడా విజయవంతంగా పూర్తి చేశారు. ఇదే రీతిలో కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ దేశంలో జరిగే అతిపెద్ద కార్యక్రమం ఇది.. మనం చూపే నిబద్ధతపైనే ఈ సర్వే విజయవంతం అవడం ఆధారపడి ఉంటుంది అన్నారు. యావత్ దేశం మొత్తం తెలంగాణ రాష్ట్రం చేపడుతున్న కుటుంబ సర్వేను గమనిస్తుందని వివరించారు. ఈ దేశంలో ప్రగతిశీల భావాలను, కార్యక్రమాలను వ్యాప్తి చేయడానికి ఈ సర్వే గొప్పగా ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు ప్రతి చిన్న విషయం కూడా నిర్లక్ష్యం చేయకుండా ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి, ఇతర ఉన్న అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించుకోవాలని తెలిపారు. సర్వేపై కలెక్టర్లతో పాటు అన్ని స్థాయిలోని అధికారులు విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ప్రధానంగా పట్టణాలపై దృష్టి పెట్టాలని కోరారు. కార్యక్రమంలో చీఫ్ సెక్రటరీ శాంత కుమారి, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తాన్య యితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**వార్తాప్రభ - పంచాంగం**

**10-11-2024 ఆదివారం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షబుతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం. ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : నవమి 09:02 వరకు
నక్షత్రం : ధనిష్ఠ10:59 వరకు
వర్జ్యం : 05:47 నుండి 07:18 వరకు
దుర్ముహూర్తం : 03:55 నుండి 04.40 వరకు
రాహుకాలం : 04.16 నుండి 05:41 వరకు
మంచి సమయం : 02:52, నవంబర్ 11 నుండి 04:23, నవంబర్ 11 వరకు
సూర్యోదయం : 6:18 కి
సూర్యాస్తమయం : 5:42 కి

## శావాల దేవదత్ కు చైర్మన్ పదవి

**తిరువూరు,నవంబర్ 9 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సేంద్రియ ఉత్పత్తుల ధ్రువీకరణ అథారిటీ (ఏపీ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ) చైర్మన్ గా శావల దేవదత్ నియమితులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం శనివారం ప్రకటించిన వివిధ కార్పొరేషన్ చైర్మన్ పదవుల లిస్టులో దేవదత్ పేరును ఖరారు చేయడం పట్ల తిరువూరు నియోజకవర్గంలోని దత్ అభిమానులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ ,పట్టణానికి చెందిన పలువురు టిడిపి ద్వితీయ శ్రేణి నాయకులు దేవదత్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్ర మంత్రి సుభాష్ కు మరో అరుదైన గౌరవం

- చదువుకున్న కళాశాలకే రాష్ట్ర మంత్రిగా, ముఖ్యఅతిథిగా




**అమలాపురం,నవంబర్ 9 (వార్తాప్రభ) :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కు అరుదైన గౌరవం లభించింది.తాను చదువుకున్న కళాశాలకే రాష్ట్ర మంత్రిగా, ముఖ్యఅతిథిగా హాజరైన సంఘటన ఈరోజు అమలాపురంలో చోటుచేసుకుంది.తమ కళాశాలలో చదువుకుని,మంత్రి హొదాలో కళాశాలలో జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావడం అటు కళాశాల యాజమాన్యం ఇటు విద్యార్థి లోకంలో ఆనందానికి అవధులు లేకుండా పోయింది.వివరాల్లోకెళ్తే శనివారం అమలాపురం ఎస్ కె బీ ఆర్ కళాశాలలో "చదువుల కోసం పని" ఆవిష్కరణ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితులుగా రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సుభాష్ హాజరయ్యారు.అలాగే అమలాపురం ఎంపీ హరీశ్ మాధుర్ ఎమ్మెల్సీలు సూర్యనారాయణ రావు, ఇజ్రాయిల్ కూడా హాజరయ్యారు. మంత్రి సుభాష్ కళాశాల ప్రాంగణంలో ప్రవేశించగానే మా కళాశాల పూర్వపు విద్యార్థి అంటూ విద్యార్థులు కేరింతలు కొడుతూ మంత్రి సుభాష్ కు స్వాగతం చెబుతూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.స్వాగత ద్వారాలు,ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి కాలేజీ యాజమాన్యం తమ ఆనందాన్ని, అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం మంత్రి సుభాష్ కళాశాలలో ఏర్పాటు చేసిన "చదువుల కోసం పని" శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. తదనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ తాను చదువుకున్న కళాశాలకు మంత్రి హొదాలో రావటం,విద్యార్థులతో మమేకం అవ్వటం జీవితంలో మరపురాని అనుభూతిని మిగిల్చిందన్నారు.ఈ సంతోషం పది కాలాలు పదిల పరచు కుంటానన్నారు.విద్యార్థి దశ ప్రతి ఒక్కరి జీవితంలో మధురమైన క్షణాలని మంత్రి తన విద్యార్థి దశను జ్ఞాపకం చేసుకున్నారు. విద్యార్థులు అందరూ చక్కగా చదువుకుని ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్న రంగాల్లో ప్రావీణ్యం సంపాదించి ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై పెట్టుకున్న ఆశలను అడియాసలు చేయకుండా సమయాన్ని సద్వినియోగం చేసుకొని జీవిత కలలను సాకారం చేసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యకు సంబంధించి ఏ కార్యక్రమం చేపట్టిన తన పూర్తి సహకారం అందిస్తానని మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్, ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణ రావు, ఇజ్రాయిల్, మాట్లాడుతూ ఒక ప్రణాళిక ద్వారా చదువుకొని అనుకున్న లక్ష్యాలను సాధించాలని కోరారు.జన్మనిచ్చిన తల్లిదండ్రులు, విద్యాబుద్ధులు చెప్పిన గురువులను ఎన్నడు మరచిపోకూడదని హితవు పలికారు. కళాశాల కరస్పాండెంట్ ఎన్. సుబ్బరాజు,ప్రిన్సిపల్ ఎన్.శ్రీనివాస్ రావు, బంగార్రాజు, దత్తు, కామేశ్వరరావు సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 905వ రోజులుగా పేదలకు అన్నదానం



**కాకినాడ,నవంబర్ 9 (వార్తాప్రభ) :** అన్నా ఎన్టీఆర్ జనార్ధన్ క్యారేజీలో 905వ రోజు పేదలకు అన్నదానం జరిగింది. విశాఖ జిల్లా తూర్పు నియోజకవర్గం ఫౌండేషన్ అధ్యక్షులు గా జి.శ్రీనివాసరావు ఎంపికైన సందర్భంగా పేదలకు అన్నదానం చేసినట్లు ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు తెలిపారు.తూర్పు నియోజకవర్గంలో ఫౌండేషన్ ద్వారా శ్రీనివాసరావు ఎన్నో కార్యక్రమాలు చేస్తూ తెలుగుదేశం పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్నారన్నారు.భోజనవసతి కల్పించడంలో అండగా ఉంటున్న టిడిపి నాయకులు, ఫౌండేషన్ కుటుంబ సభ్యులు,మహిళా నాయకులు తదితరులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర ఫౌండేషన్ అధ్యక్షులు బత్తుల సూర్య ప్రసాద్ నగర ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు కర్రి వీరబాబు మండపాక వీర వెంకట సత్యనారాయణ ,సురేష్, రమేష్, ఫౌండేషన్ సభ్యులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కష్టాలలో వెన్నుదన్నుగా ఉన్న దేవ దత్ కు అగ్ర తాంబూలం



**విస్సన్నపేట,నవంబర్ 9 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ అధికారంలో లేని సమయంలో అన్నీ తానే అయ్యి తిరువూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా ఎస్ దేవదత్ చేసిన విశేషమైన కృషికి గుర్తింపు వచ్చిందని టిడిపి సీనియర్ నాయకులు అనుకుంటున్నారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు విజనరీ తెలిసిన ఏకైక నాయకుడు సీనియర్ రాజకీయవేత్త అపార అనుభవం కలిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏపీ స్టేట్ ఆర్గానిక్ ప్రొడక్ట్ సర్టిఫికేషన్ అథారిటీ నియామకంలో ఎస్ దేవ దత్ ను నియమించడం పట్ల తాత కుంట్ల తెలుగుదేశం పార్టీ హర్షం వ్యక్తం చేసింది. పార్టీని నమ్ముకున్న వారికి తెలుగుదేశం పార్టీ గుర్తింపునిస్తుంది అని చెప్పడానికి నిదర్శనమే ఇది అని చెప్పవచ్చు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో దేవదత్తు గ్రామ గ్రామాన పార్టీని బలోపేతం చేస్తూ రాత్రనగా పగలనకా ఎండనక వాననక చలి అనక ఏ సమస్య వచ్చినా పిడుగు పడిన ప్రమాదాలు జరిగిన తానున్నానని భరోసా ఇస్తూ ఎవరికి ఏ కష్టం వచ్చిన తాను పక్కన ఉండేవారని నాడు కార్యకర్తల కష్టాలను చూసి ఓదార్చిన ఆయన టిడిపి విజయ పరంపరలోనూ తనదైన ముద్ర వేయడం జరిగిందని కొసమెరుపుగా చెప్పుకోవచ్చు. ముగ్ధ మనోహర మోముతో నైనానందకరంగా చిరు మందహాసంతో ఎంతటి విపత్తు వచ్చిన కురుక్షేత్ర యుద్ధంలో ధర్మ పోరాటం కొరకు చక్రం తిప్పిన శ్రీకృష్ణుని వలె తిరువూరు నియోజకవర్గంలో చక్రం తిప్పే వ్యక్తిగా అజాతశత్రువుగా దేవదత్ పార్టీ కష్టాలలో ఉన్నప్పుడు తానున్నానని పేరు తెచ్చుకున్నారని సర్వత్రా వినిపిస్తుంది.

# శాసనమండలిలో ప్రజా గొంతుక వినిపించాలి..



**గన్నవరం,నవంబర్ 9 (వార్తాప్రభ) :** ప్రభుత్వ విద్యా వ్యవస్థను కాపాడుకునేందుకు ఉపాధ్యాయ లోకం, నిరుద్యోగ యువత సంఘటితమై ఒక్క మాటగా ముందుకు సాగితే శాసనమండలిలో ప్రజా గొంతుక( పిడిఎఫ్ ) వినిపించడం ఖాయమని తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఐ. వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు. కృష్ణాజిల్లా గన్నవరం లో యుటిఎఫ్ కృష్ణాజిల్లా స్వర్ణోత్సవ మహాసభలు రోటరీ ఆడిటోరియంలో షేక్ సాబ్జి వేదికలో అంగరంగ వైభవంగా శనివారం ప్రారంభమయ్యాయి. యుటిఎఫ్ కృష్ణాజిల్లా అధ్యక్షులు బి. కనకారావు అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో ఐ.వెంకటేశ్వరరావు ఉత్తేజపూరితమైన ఉపన్యాసం చేశారు. గన్నవరం అంటేనే ఉద్యమాల పురిటి గడ్డ అన్నారు.ఉపాధ్యాయ ఉద్యమాలను ఇక్కడ ఉగ్రరూతలూగించారని, పాలకులను, అధికారులను వణికించారని గుర్తు చేశారు. ప్రజా నేతలు పుచ్చలపల్లి సుందరయ్య, అట్లూరి శ్రీమన్నారాయణ స్ఫూర్తితో ఎర్రజెండా నాటి నుంచి నేటి వరకు ప్రజా పోరాటాలు సాగిస్తూనే ఉందన్నారు. అటువంటి పోరాటాల పురిటి గడ్డపై కృష్ణాజిల్లా యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలు జరుపుకోవడం గొప్ప విషయం అన్నారు. 50 ఏళ్ల ఎగిసిన పిడికెళ్ళు నుంచి పుట్టిన సంఘం యుటిఎఫ్ అన్నారు. చరిత్రక అవసరం నుంచి పుట్టినటువంటి సంఘం లో పని చేయడం మన అదృష్టంగా భావించాలని అన్నారు. జెండా ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలి. ప్రభుత్వ విద్యా రంగం మనుగడ సాధించాలంటే ఉపాధ్యాయులంతా ఏకతాటిపైకి వచ్చి సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలనీ, దానికి యూటీఎఫ్ కీలక భూమిక పోషించాలన్నారు. ప్రస్తుతం విద్య వ్యవస్థ, దానిలోని చట్టాలు, విధివిధానాల గురించి తెలియనోళ్లు మంత్రులుగా అధికారులుగా ఉన్నారనీ అన్నారు. ప్రవీణ్ ప్రకాష్ కలెక్టర్ గా తూర్పుగోదావరి వచ్చినప్పుడు నీవు కలెక్టర్ గా పనికిరావని చెప్పానని, మళ్లీ ఆయన వైసీపీ ప్రభుత్వంలో ఎడ్యుకేషన్ చీఫ్ సెక్రటరీగా వస్తే.. నీవు కలెక్టర్ గా పనికిరావని ధైర్యంగా చెప్పిన ఎమ్మెల్సీ నేనేనంటూ గుర్తు చేశారు. ఆయన నవ్వుకుని నాతో ఫోటో తీయించుకున్నారనీ చెప్పారు.రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజా గొంతుకు అయిన పిడిఎఫ్ అభ్యర్థి కె ఎస్ లక్ష్మణరావును గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, నిరుద్యోగ యువతపై ఉందన్నారు. ముఖ్యంగా యుటిఎఫ్, ఇతర ఉపాధ్యాయ, కార్మిక సంఘాలు కీలక పాత్ర పోషించడానికి సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన విద్యావిధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. దీనిలో ప్రజలను కూడా భాగస్వాములు చేసేందుకు యుటిఎఫ్ కీలక భూమిక పోషించాలన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను కాపాడుకునేందుకు శాసనమండలిలో సమరశీల పోరాటం చేస్తున్న ఘనత పిడిఎఫ్ ఎమ్మెల్సీలదే అని గుర్తు చేశారు. మరింతకాలం ఉపాధ్యాయులకు అండగా ఉండి, పోరాటాలు చేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. తొలుత మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు జాతీయ పతాకాన్ని, యుటిఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు పి. రాందేవ్ ఎస్ టి ఎఫ్ ఐ పతాకాన్ని, మాజీ జిల్లా సహా అధ్యక్షులు దాసరి నవ భారతి సంఘ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వర్ణోత్సవ సావనీర్ ను ఎమ్మెల్సీలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎస్ ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శులు కె.ఏ ఉమామహేశ్వరరావు, ఎస్పీ మనోహర్ కుమార్, సిఐటియు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి వై. నరసింహారావు,విశ్రాంత అధ్యాపకులు గన్నే వెంకట్రావు, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె. లెనిన్ బాబు, జిల్లా కోశాధికారి మరీదు వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 11 నుండి 16 వరకు వార్షిక బ్రహ్మోత్సవ, కృత్తిక దీపోత్సవ వేడుకలు



**ఆగిరిపల్లి, నవంబర్ 9 (వార్తాప్రభ) :** ఈనెల 11 నుండి 16వ తేదీ వరకు శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మి నరసింహ స్వామి వార్ల వార్షిక బ్రహ్మోత్సవ మరియు కృత్తిక దీపోత్సవ వేడుకలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కార్యనిర్వాహణా ధికారి సిహెచ్ సాయి తెలిపారు. ప్రతిరోజు ఉదయం సుప్రభాత సేవ, నిత్య పూజలు, బాల భోగ నివేదన, బ్రహ్మోత్సవం విశేష పూజలు, నిత్య హోమం, బలిహరణ మహా నివేదన నీరాజన మంత్రపుష్ప తీర్థ ప్రసాద వినియోగము, సాయంత్రం సాయంకాలపు అర్చనలు నిత్య హోమము, విశేష శాంతి హోమం, ఆలయ బలిహరణ నిరాజన మంత్ర పుష్ప తీర్థ ప్రసాద వినియోగం, ఉభయ దాతల ఆశీర్వచనాల కార్యక్రమాన్ని ఆలయ అర్చక స్వాములు వేదాంతం శేషుబాబు, జి రామ అనంతకృష్ణ, తళిహస్వామి వేదాంతం లీలా మనోహర ప్రసాదుల పర్యవేక్షణలో జరుగుతాయన్నారు. కావున వార్షిక బ్రహ్మోత్సవ మరియు కార్తిక దీపోత్సవ కార్యక్రమానికి యావన్మంది భక్తులు హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాల్సిందిగా ఆలయ కార్యనిర్వాహణాధికారి కోరారు.

## పంట మార్పిడి తప్పనిసరి రెండో పంటకు సాగునీరు ఇవ్వండి

- కేడీసీసీ బ్యాంకు మాజీ జిల్లా డైరెక్టర్ తాతా బ్రహ్మ విష్ణు ఉమామహేశ్వరరావు



**పెడన,నవంబర్ 9 (వార్తాప్రభ) :** చాలా సంవత్సరాలుగా రెండో పంట లేకపోవడం వల్ల భూములు చౌడువారాయని తప్పనిసరి పరిస్థితుల్లో ఈ సంవత్సరం పంట మార్పిడి చేయవలసిన అవసరం ఉందని కేడీసీసీ బ్యాంకు మాజీ డైరెక్టర్ తాత బ్రహ్మ విష్ణుఉమా మహేశ్వరావు అన్నారు. ఈమేరకు ఆయన ఒక పత్రిక ప్రకటన శనివారం సాయంత్రం విడుదల చేశారు. పెడన నియోజవర్గానికి దాళ్వా అవసరం ఎంతైనా ఉందని అన్నారు. నియోజకవర్గంలో దాదాపు లక్ష ఎకరాలు సాగులో ఉన్నప్పటికీ అన్ని ప్రాంతాలు అపరాల సాగుకు అనువు కాదని తెలిపారు. సారవంతమైన భూములు కూడా నిస్సత్తువగా మారిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఫలితంగా రానురాను దిగుబడులు తగ్గిపోతున్నాయని అన్నారు. బంటుమిల్లి కృత్తివెన్ను మండలాల తీర ప్రాంత భూములతో పాటు రామరాజు ఛానల్ ఆయకట్టు అంతా కూడా దాల్వాకు అనుకూలమైన భూములని తెలిపారు. స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఈ విషయంలో రైతులకు అనుకూలంగా నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

## రామాయణం చరిత్ర పై విద్యార్థులకు అవగాహన కల్పించడం గొప్ప విషయం - సిఐ ఉపేంద్ర



**రాజాం,నవంబర్ 9 (వార్తాప్రభ) :** వికాస్ తరంగిణి ఆధ్వర్యంలో ,రాజాం నియోజకవర్గం పరిధిలో శ్రీరామాయణం చిత్రలేఖన పోటీలు విద్యా ర్థులకు నిర్వహించినది. విశ్వామి త్రుడు తలపెట్టిన యాగ సంరక్షణ అనంతరము రామలక్ష్మణులు విశ్వామిత్రుని ఆజ్ఞ గురించి ఎదురుచూస్తూ నమస్కరి స్తున్న దృశ్యాన్ని విద్యార్థులు చిత్రీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజాం రూరల్ సీఐ ఉపేంద్ర విద్యార్థుల ఉద్దేశించి రాముడు, లక్ష్మణుడు విశ్వామిత్రుని గురువుగా ఎలా గౌరవించారు అన్న విషయాన్ని, అన్నదమ్ముల అనుబంధాన్ని ,భార్యాభర్తల సంబంధాన్ని విద్యార్థులకు వివరించారు. వారాడ వంశీకృష్ణ మాట్లాడుతూ ఈ దశ నుండి రామాయణం చరిత్రపై విద్యార్థులకు అవగాహన కల్పించడం గొప్ప విశేషమని ఇది వినియోగించుకున్న విద్యార్థులకు పాఠశాల యాజమాన్యానికి తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికాస్ తరంగిణి గౌరవాధ్యక్షులు టి టి వి రమణ మూర్తి మరియు వాకచర్ల వెంకట పైడిరాజు వికాస్ తరంగిణి అధ్యక్షులు, సంస్కార వికాస కోఆర్డినేటర్ డొంక త్రినాధులు, డ్రాయింగ్ టీచర్లు పొదిలాపు కృష్ణ, బెవర సాయి శంకర్ , భారతి, గణపతి మొదలగు వారు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎంఈలు.. ఆర్థిక వృద్ధికి చోదకశక్తులు

- ఎంఎస్ఎంఈల అభివృద్ధికి ప్రభుత్వాల చేయూత
- బ్యాంకుల అనుసంధానంతో వైవిధ్య కార్యక్రమాలు
- యూబీఐ చీఫ్ జీఎం (ముంబై) చందర్ మోహన్ మినోచా




**విజయవాడ,నవంబర్ 9 (వార్తాప్రభ) :** సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పారిశ్రామిక యూనిట్లు (ఎంఎస్ఎంఈ) దేశ ఆర్థిక వృద్ధి చోదకశక్తులని.. వీటి అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయూతనందిస్తున్నాయని..వీటిని సద్వినియోగం చేసుకోవాలని యూబీఐ చీఫ్ జీఎం (ముంబై) చందర్ మోహన్ మినోచా అన్నారు. కేంద్ర ప్రభుత్వ జాతీయ ఎంఎస్ఎంఈ క్లస్టర్ అవుట్‌రీచ్ కార్యక్రమం కింద ఏపీ ఎస్ఎల్‌బీసీ కన్వీనర్ భాస్కరరావు ఆధ్వర్యంలో భారత ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం శనివారం నగరంలోని ఐలాపురం కన్వెన్షన్ సెంటర్లో బంగారు ఆభరణాల క్లస్టర్ వ్యవస్థాపకుల సమావేశం నిర్వహించారు. వ్యాపారులు, తయారీదారులతో పాటు ఆభరణాల వ్యాపారవేత్తలు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హెచ్ఆర్ విభాగ చీఫ్ జనరల్ మేనేజర్ (ముంబై) కీలకోపన్యాసం చేస్తూ బ్యాంకుల అనుసంధానంతో వివిధ కార్యక్రమాలు అమలవుతున్నాయన్నారు. వివిధ బ్యాంకుల పథకాలతో పాటు ఎంఎస్ఎంఈ యూనిట్ల వృద్ధి, అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై చర్చించారు. కార్యక్రమంలో ఏపీ పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ ఎ.సుధాకర్, బంగారు ఆభరణాల వర్తక సంఘం ప్రతినిధిగా శ్రీ విశ్వకర్మ గోల్డ్‌స్మిత్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఎండీ డి.శ్రీనివాసరావు, యూబీఐ రీజనల్ హెడ్ ఎం.శ్రీధర్, డిప్యూటీ రీజనల్ హెడ్ హరీష్ బేతా, ఎన్‌టీఆర్ జిల్లా ఎల్‌డీఎం కె.ప్రియాంక తదితరులు పాల్గొన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రివర్యులు నిర్మలా సీతారామన్ దేశంలోని దాదాపు 195 కేంద్రాలకు చెందిన ఎంఎస్ఎంఈ వ్యవస్థాపకులతో వర్చువల్‌గా సంభాషించగా.. ఈ కార్యక్రమాన్ని సమావేశంలో పాల్గొన్న అతిథులు వీక్షించారు.

## సమగ్ర కుటుంబ సర్వేలో యాదవులందరూ "యాదవ్" అని తప్పక రాయండి

- పిలుపునిచ్చిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు "బేరి"



**హైదరాబాద్,నవంబర్ 9 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే) సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రతి ఒక్కరూ తమ తమ కులాలు తప్పనిసరిగా నమోదు చేయించాలనీ రాష్ట్ర బీసీ నేత భేరి రామచంద్ర యాదవ్ పిలుపునిచ్చారు. కులమే మన బలం ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ తమ కులాలని నమోదు చేయించాలనీ, కులాల ఆధారంగా రిజర్వేషన్ కల్పన రాజకీయంగా ఉద్యోగంగా విద్యాపరంగా ప్రమోషన్ల పరంగా అందరికీ మేలు జరుగుతాది, కాబట్టి తప్పనిసరి నమోదు చేయడానికి కోరారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి యాదవ్ ఫారం 7వ (కులం) కాలంలో యాదవ్ అని తప్పకుండా రాయాలనీ, గతంలో జరిగిన సమగ్ర సర్వేలో యాదవ్ బదులుగా గొల్ల అని కొందరు రాయించడం మూలంగా రాష్ట్రంలో మన యాదవ జనాభా తక్కువ అని తేలిందన్నారు. కావున యాదవ కుల బాంధవులందరూ తప్పనిసరిగా కులం కాలంలో "యాదవ్" అని మాత్రమే వాయించాలని "భేరి" పిలుపునిచ్చారు.

## రక్తహీనత పై అవగాహన పెంచుకోవాలి - డాక్టర్ చప్పిడి



**కాకినాడ రూరల్/కరప,నవంబర్ 9 (వార్తాప్రభ) :** రక్తహీనతపై అవగాహన కలిగి ఉండాలని హిమోగ్లోబిన్ పరీక్ష చేయించుకోవాలని పళ్ళు ఆకు కూరలు కాయగూరలు ఆహారాన్ని గర్భిణీ స్త్రీలు తప్పక తీసుకోవాలని తెలుగుదేశం రాష్ట్ర ఆరోగ్య కార్యనిర్వాహక కార్యదర్శి అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్ పర్సన్ అలై డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కరప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శ్రీ పద్మా రామ్ క్లబ్ అధ్యక్షులు పెంకే. శివ కుమార్ అధ్యక్షతన గర్భిణీ స్త్రీలకు పండ్లు బిస్కెట్స్ పంపిణీ చేయడం జరిగినది డాక్టర్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ప్రతినెలా క్రమం తప్పకుండా వైద్యుని సంప్రదించాలని వారి సూచనలు పాటించాలని కోరారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన అలయన్స్ గవర్నర్ అలై వనుం శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి నెల ఈ కార్యక్రమం చేపడతామని ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్నటువంటి సిబ్బంది లైఫ్ మెంబర్లుగా జాయిన్ అవ్వడం నాకు చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో కరప పి హెచ్ సి పి ఎం ఎం ఎస్ వై ప్రోగ్రాంలో డాక్టర్ శ్రీనివాస్ నాయక్, డాక్టర్ పెద్దిరెడ్డి శ్రావ్య గైనకాలజిస్ట్ సి హెచ్ ఓ రత్నకుమారి, కే. రాజగోపాల్ రావు,ఎంపీ హెచ్ ఎస్ ఎమ్ డి వి.సత్యనారాయణ, హెచ్ వి, ట్రెజరర్ వివి వి. వరప్రసాద్, కరప పీహెచ్సీ సిబ్బంది,ఎం.ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎం ,హెల్త్ అసిస్టెంట్ , ఆశాలు,అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ లో రెడ్డిది విశిష్ట స్థానం: నల్లమిల్లి శేషారెడ్డి



**కాకినాడ,నవంబర్ 9 (వార్తాప్రభ) :** రాజకీయ, విద్య ,వ్యాపార కళారం గాల్లో స్ఫూర్తిదాయకంగా నిలిచిన రెడ్ల చరిత్రను అందరూ చదువుకునేందుకు వీలైన భాషలో రూపొందించారని ఆదిత్య విశ్వవిద్యాలయ ఛాన్సలర్ శేషారెడ్డి అన్నారు. ప్రముఖ రచయిత ర్యాలీ ప్రసాద్ రచించిన ఘన చరితల రెడ్లు సుగుణ శీలురు భూమంచి రెడ్లు పుస్తకాన్ని కాకినాడ శ్రీనగర్ లోని ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రచయిత ర్యాలి ప్రసాద్ మాట్లాడుతూ శతాబ్ద కాలం నుండి తెలుగు జాతికి రెడ్డి ప్రముఖులు అనేక రంగాల్లో ఎనలేని సేవలందించారని వారు కృషి రేపటి తరాలకు అందించాలనే సదుద్దేశంతో ఈ పుస్తకం రచించడం జరిగింది అన్నారు. కాకినాడ రెడ్డి సంఘం అధ్యక్షుడు నల్లమిల్లి బుచ్చిరెడ్డి మాట్లాడుతూ రెడ్ల ఘన చరిత్రను రచయిత ర్యాలీ ప్రసాద్ సవివరంగా అందించారని అన్నారు. సంస్థ కార్యదర్శి ద్వారంపూడి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఆధారాలతో కూడిన చరిత్రను అందరూ చదవాల్సిన పుస్తకమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాకినాడ రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు సాహిత్య అభిమానులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు అందజేత



**విస్సన్నపేట, నవంబర్ 9 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో కారుణ్య మోటార్స్ గుర్రం రవీంద్రరావు ఆధ్వర్యం లో దసరా- దీపావళి శుభాకాంక్షలతో 58 మంది వాహనాల కొనుగోలుదారుల గిఫ్ట్ కూపన్లు గ్రామ ప్రముఖులచే డ్రా తీయించి బహుమతులు అందించారు. తిరువూరు ఏఎంసీ వైస్ చైర్మన్ వైభవ్ జ్యూయలరీస్ కుక్కడపు వెంకట నాగేశ్వరరావు మొదటి బహుమతి ఫ్రిజ్ ను కొప్పుల కృష్ణారావు ఏ కొండూరు, విజయలక్ష్మి జ్యూయలరీస్ అధినేత కుక్కడపు శ్రీనివాస్ ద్వితీయ బహుమతి గ్రైండర్ ను బత్తుల మారేశ్వ రావు పాతరేపూడి, మరియు తృతీయ బహుమతిని మిక్సీ ను జి వినీత్ అప్పిడి శ్రీనివాసరెడ్డి చిలుకూరి వారి గూడెం విజేతలకు అందించారు. కొనుగోలుదారుల సమక్షంలో డ్రా తీసి బహుమతులు అందించినందుకు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## అభినందనలు తెలిపిన కొర్లమండ టిడిపి సీనియర్ నేత



**విస్సన్నపేట,నవంబర్ 9 (వార్తాప్రభ) :** తిరువూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గా తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అన్నీ తానై అమరేంద్ర బాహుబలి వలె తిరువూరు తెలుగుదేశం పార్టీ చైతన్యను నడిపిన మహోన్నత వ్యక్తి ఎస్ దేవదత్ అని కొర్లమండ టిడిపి సీనియర్ నాయకులు నెక్కలపు శ్రీనివాసరావు మీడియా సమావేశంలో తెలిపారు. ఆయన ప్రతిభకు గుర్తింపునిస్తూ ఆంధ్రప్రదేశ్ ఆర్గానిక్ ప్రొడక్ట్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ గా దేవదత్ ను నియమించడం పట్ల పదవి వరించిన వారికి అభినందనలు తోపాటు నియామకం అందించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని చెప్పారు.

# సమగ్ర కుల గణనకు ప్రజలు సహకరించాలి.

**- కార్పొరేటర్ వి గంగాధర్ రెడ్డి పిలుపు**



**శేరిలింగంపల్లి,నవంబర్ 9 (వార్తాప్రభ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన సమగ్ర కుల గణనకు ప్రజలు సహకరించాలని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ నెల 6వ తేదీ నుంచి ప్రారంభమైన కుటుంబ సర్వేలో భాగంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్‌పల్లి గ్రామంలో మున్సిపల్ అధికారులతో కలిసి కుల గణన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, సమగ్ర సర్వేకు సహకరించాలనీ, అనుమానాలున్నచో అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. సర్వే ఫారంలో అన్ని వివరాలను సక్రమంగా పూరించి అధికారులకు అందజేయడం ద్వారా సంక్షేమ పథకాలు సకాలంలో అందుతాయని,అందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ప్రేమ్ కుమార్, టాక్స్ ఇన్స్పెక్టర్ మురళీ కృష్ణ, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభం చేసిన కందుల!!

**సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహిస్తున్న పీఎం పథకం రామగుండం బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి**



**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)** మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ (పి.ఎం.ఎఫ్.ఎం.ఈ.) స్కీమ్ లేదా ప్రధాన్ మంత్రి ఫార్మలైజేషన్ స్కీమ్ అనేది ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్ప్రైజెస్ లను ప్రోత్సహించే లక్ష్యంతో భారత ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించింది అని అన్నారు రామగుండం బిజెపి ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి. ఈ మేరకు శనివారం అంతర్గాం మండలం లింగాపూర్ గ్రామంలోని ఇందిరమ్మ కాలనీలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభించి కందుల సంధ్యారాణి మాట్లాడారు. ప్రధానమంత్రి స్కీం ద్వారా 35 శాతం సబ్సిడీతో యూనిట్ ప్రారంభించి 16 మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశం కల్పించిన ప్రాజెక్టు అభివృద్ధి చెందాలి అని ఆకాంక్షించారు. పరిశ్రమను ఏర్పాటుచేసిన కందుల పుష్పలత సంతోష్ దంపతులను ఈ సందర్భంగా సంధ్యారాణి అభినందించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పరిశ్రమ శాఖ జనరల్ మేనేజర్ మధుసూదన చారి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ వెంకటేష్, ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ మధులత, జిల్లా రిసోర్స్ పర్సన్ రామకృష్ణ పాల్గొన్నారు.

# కుటుంబ సర్వే తీరుపై అదనపు కలెక్టర్ తనిఖీ!!

- స్పాట్లో ఎన్యుమరేటర్లకు పలు సూచనలు
- పారదర్శకంగా, కచ్చితత్వం అయిన డేటా నమోదు చేయాలి
- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జే. అరుణశ్రీ



**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)** కుటుంబ సర్వే తీరుపై అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. రామగుండం నగరపాలక సంస్థ ఐదవ డివిజన్ పరిధిలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వే తీరును స్థానిక సంస్థల జిల్లా ఆదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ పరిశీలించి సంఘటన స్థలంలోనే ఎన్యుమరేటర్లకు పలు సూచనలను చేశారు. పారదర్శకంగా, కచ్చితత్వం అయిన డేటా నమోదు చేయాలి అని తెలిపారు. ఆధార్, రేషన్ కార్డు, ధరణి పాస్ పుస్తకం, మొబైల్ నెంబర్లను ఒకటికి రెండు సార్లు అడిగి సరిగా రాయాలి అని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంట రామగుండం తహశీల్దార్ కుమారస్వామి, నగరపాలక అసిస్టెంట్ కమిషనర్ రాజలింగు, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తదితరులు ఉన్నారు.

### తాటిపత్రిలు, మాచ్యుర్ మిషిన్లు, ప్యాడి క్లీనర్లు పంపిణీ

**కామారెడ్డినవంబర్ 9(వార్తాప్రభ ప్రతినిధి)** కామారెడ్డి నియోజకవర్గం భిక్నూరు మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కు తాటిపత్రీ లు ప్యాడి క్లీనర్లు మాచ్యుర్ మిషన్ ల పంపిణీ చేసిన బీసీ.ఎస్సీ.ఎస్టీ .మైనార్టీ. వర్గాల ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ .

# ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టాలి

**-జలమండలి మేనేజర్ ఎం.డి. అమీరుద్దీన్**

**ఇంకుడు గుంత ఏర్పాట్లపై అవగాహన కార్యక్రమం.**

**కూకట్ పల్లి,నవంబర్9(వార్తాప్రభ):** నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని, వర్షకా లంలో పడిన ప్రతీ నీటి చుక్కను వృధా పోనియకుండా భూమిలో ఇంకే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని కూకట్ పల్లి సెక్షన్ జలమండలి మేనేజర్ ఎం.డి. అమీరుద్దీన్ అన్నారు. శనివారం జలమండలి అధికారుల సూచనల మేరకు కూకట్ పల్లి సెక్షన్ పరిధిలోని డివిజన్ 9 లోని సబ్ డివిజన్ 1 లోని పలు కాలనీలలో భూగర్భ జలాల పెంపే లక్ష్యంగా గాంధీకి చెందిన స్వచ్ఛంద సంస్థలు సహకారంతో అవగాహన కార్యక్రమాని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వర్షపు నీటిని భూమిలో ఇంకే విధంగా చూడాలని అన్నారు. దీని కోసం ప్రతి ఇంటిపై పడిన వర్షపు నీరు భూమిలో ఇంకే విధంగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసు కోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో సుభాష్, జలమండలి ఉద్యోగులు రవీందర్ రెడ్డి, కుమార్, చింటూ,దుర్గేష్, పాషా తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు మంచినీరు అందించడంలో ఎమ్మెల్యే విఫలం

- బురదమయంగా కిన్నెరసాని మంచినీరు
- పట్టించుకోని ప్రజా ప్రతినిధులు,అధికారులు
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)** కొత్తగూడెంలి :కొత్తగూడెం మున్సిపల్ పరిధిలో ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించడంలో స్థానిక శాసనసభ్యులు పూర్తిగా విఫలమయ్యారని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ విమర్శించారు. శనివారం పట్టణంలోని గుడివాడ రామ్ లక్ష్మణుల బస్తీ 29వ వార్డులో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ తిరిగి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ కొత్తగూడెం మున్సిపల్ పరిధిలో గత కొన్ని నెలలుగా కిన్నెరసాని మంచినీరు బురదమయంగా వస్తున్న పాలకులకు పట్టింపు లేదని అధికారులకు సమస్య పరిష్కరించాలనే ఆలోచన చేయకపోవడం చాలా దౌర్భాగ్యం అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని, మంచి నీటి పరిష్కరిస్తామని గొప్పలు చెప్పుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారు కానీ ప్రజలు త్రాగటానికి వీలులేని విధంగా నెలల తరబడి బురద నీరు సరఫరా అవుతున్న కూడా సమస్యను పరిష్కరించాలనే చిత్తశుద్ధి లేకపోవడం చాలా దౌర్భాగ్యకరమన్నారు. పట్టణంలో సరఫరా అవుతున్న కిన్నెరసాని నీటిని పాలకులు కానీ,అధికారులు కానీ ఒక్కరోజైనా తాగుతారా అని ప్రశ్నించారు?. జిల్లా అధికారులు తక్షణమే స్పందించి స్వచ్ఛమైన మంచి నీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున్ రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్,తాటిపాముల హరికృష్ణ,నౌతాన్,తేజ తదితరులు పాల్గొన్నారు

# ఇండియన్ నేవీకి ఎంపికైన కుత్బుల్లాపూర్ నివాసిని అభినందించిన ఎమ్మెల్యే




**కుత్బుల్లాపూర్ నవంబర్ 9 (వార్తాప్రభ)** : ఇండియన్ నేవీలో (ఎస్ఎస్ఆర్) లో ఉద్యోగం సాధించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 128 - చింతల్ డివిజన్ కు చెందిన మేకల మనోహర్ కుమార్తె మేకల ప్రిస్పిల్లా వెస్లీ శనివారం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఇండియన్ నేవీలో ఉద్యోగం సంపాదించిన మేకల ప్రిస్మిల్లా వెస్లీని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కృషి, పట్టుదలతో జీవితంలో సాధించలేనిది ఏమీ లేదని, బలహీనతలను అధిగమించినప్పుడు ఎంతటి లక్ష్యాన్నైనా సాధించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డేగల రాము, రాచకొండ మురళి, ఆదినారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తంగా ముఖ్యమంత్రి సహాయనిధి- అరికెపూడి గాంధీ



**కూకట్ పల్లి,నవంబర్9(వార్తాప్రభ):** ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తంగా ముఖ్యమంత్రి సహాయనిధి ఆదుకుంటుందని పిఎసి చైర్మన్ శేర్లింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. కూకట్పల్లి డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ కాలనీకి చెందిన వినోద్ కుమార్ కి వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా మంజూరైన అరవై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును బాధిత కుటుంబానికి ఆరెకపూడి గాంధీ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పునరుద్ఘాటించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తోందని తెలియచేశారు. పేద మధ్యతరగతి ప్రజలకు ఆసుపత్రిలో బిల్లులు కట్టలేని పరిస్థితిలో ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తూ ఆర్థిక సాయంని అందిస్తుందని దీనిలో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు ఎన్నో వందలాది కుటుంబాలను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకున్నామని తెలిపారు. గతంలో ఉన్న బిల్లులకు అనుగుణంగానే ప్రస్తుతం ఆర్థిక సాయం అందిస్తుందని దానిని మరింత పెంచేలా కృషి చేసేందుకు ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి త్వరలోనే కలిసి వినతి పత్రాన్ని అందజేస్తానని ,మరింత ఆర్థిక సహాయం పెంచితే పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని చైర్మన్ గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, తిరుపతి రావు, విజయ్ కుమార్, ప్రేమ్ కుమార్,రాము, ముత్తయ్య,ప్రభాకర్, రెడ్డి మోహన్, సారయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# చైర్ పర్సన్ కాల్వ సుజాతను ఘనంగా సత్కరించిన కొప్పిశెట్టి దినేష్ కుమార్...

- కాల్వ సుజాతకి చైర్మన్ పదవి ఇవ్వడం హర్షనీయయి-... గంధం రాజు.



**కూకట్ పల్లి,నవంబర్ 9(వార్తాప్రభ):** తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పరిచిన ఆర్యవైశ్య కార్పొరేషన్ కార్యాలయ ప్రారంభోత్సవానికి కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి కొప్పిశెట్టి దినేష్ కుమార్,గంధం రాజు ఆధ్వర్యంలో వందల సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళ నాయకురాలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కాల్వ సుజాతని కొప్పిశెట్టి దినేష్ కుమార్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దినేష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ను నూతనంగా ఏర్పరిచి కాల్వ సుజాతని చైర్మన్గా నియమించిన రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ సీనియర్ నాయకులు గంధం రాజు మాట్లాడుతూ ప్రజాసేవలో ఎల్లప్పుడూ తన వంతు కృషి చేసి కాంగ్రెస్ పార్టీలో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానం సంపాదించుకున్న కాల్వ సుజాతకి చైర్మన్ పదవి రావడం సంతోషకరమని,మహిళలను ఆదరించి గౌరవించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంట శ్రీనివాస్ గౌడ్, రాజేష్ యాదవ్,సుబ్బు నాయుడు, దార్ల వనజ, రమేష్ నాయక్,శివ, సూరి,సరోజ వీణ,దుర్గ, సుజాత,వాణి,రోజా తదితరులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

## అమ్మవారి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి - ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ నవంబర్ 9 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ జగద్గిరిగుట్ట షిరిడి హిల్స్ లో నూతనంగా నిర్మించిన నల్ల పోచమ్మ దేవాలయం విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమానికి శనివారం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ నల్ల పోచమ్మ తల్లి దయతో ప్రజలంతా సుభిక్షంగా, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో జీవించాలన్నారు. కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ జగద్గిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం మాజీ చైర్మన్ వేణు యాదవ్, నాయకులు అడ్వకేట్ కమలాకర్, మక్సూద్ భాయ్, మెట్ల శ్రీను, ఎర్ర లక్ష్మయ్య, వెంకటేష్, ఎర్వ సాయి కిరణ్, దేవాలయం చైర్మన్ సురేందర్ రావు, ఆలయ కమిటీ సభ్యులు బండ మహేందర్, సాయి, మహేష్, నరేందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## "ఆదిశైవ బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్" ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**దుండిగల్ నవంబర్ 9 (వార్తాప్రభ) :** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి సారెగూడెంలో నూతనంగా నిర్మించిన "ఆదిశైవ బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్" ను శనివారం కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ, డివిజన్ అధ్యక్షులు శంభిపూర్ సుదర్శన్, నాయకులు కె. శ్రీశైలం, శ్రీను, బాల్ రాజ్, నాగార్జున, భాస్కర్, కార్యవర్గం సభ్యులు శేషయ్య, కామేశ్వర్ రావు, మారుతి, నాగేశ్వర్ రావు, కెబిఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సిరుసాని మహేందర్ ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



**కుత్బుల్లాపూర్ నవంబర్ 9 (వార్తాప్రభ) :** భారతీయా జనతా పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమంలొ భాగంగా 126 వ డివిజన్ జగద్గిరిగుట్టలొ బీజేపీ నాయకులు సిరుసాని మహేందర్ ఆధ్వర్యంలో శనివారం మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ ని కలిసి తదుపరి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. వారి కార్యకర్తలతో కలిసి 5000 వేయిల వరకు సభ్యత్వ నమోదు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ మహిళ మోర్చా జనరల్ సెక్రటరీ అరకాల సుధా సిద్దిరాంరెడ్డి, హనుమంతచారీ, నాగరాజు, శ్యామ్.వినయ్ భానుప్రకాష్ జగదీప్ రాయ్.శివకుమార్. ముకేశ్. భాను.చింటూ. యాదగిరి, సంతోష్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

**కూకట్ పల్లి,నవంబర్9 (వార్తాప్రభ):** కూకట్పల్లి వై జంక్షన్ అంబేద్కర్ పార్కు వద్ద ఒక వ్యక్తి మృతి చెందాడు. కూకట్పల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిన్న మధ్యాహ్నం రెండు గంటలకు వ్యక్తి వయసు సుమారు 50 సం.. మృతి చెందిన సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ చేపడుతున్నారు.



# ఎడిటోరియల్

## సెంటర్ పాయింట్ పవనేనా ?

ఏపీ రాజకీయాల్లో కింగ్ మేకర్ కావాలని ఒకనాడు ఆలోచించిన పవన్ కి ఇపుడు కాలం కలిసి వచ్చింది. ఆయనలో ఆవేశపరుడినే అంతా గతంలో చూశారు. ఇపుడు ఆయన ఆవేశం వెనక అర్ధాలను వెతికే పనిలో పడ్డారు. నిజానికి నాడూ నేడూ పవన్ కళ్యాణ్ తాను చెప్పదలచుకున్నది సభా వేదికగా గట్టిగానే చెబుతూ వస్తున్నారు.ఆ సమయంలో ఆయన తాను అధికార పక్షమా లేక ప్రతిపక్షమా అన్నది కూడా ఆలోచించరన్నది కూడా అంతా అనుకునే విషయమే. ఆయన జనం కోసం వారి సమస్యల కోసమే మాట్లాడుతారు అని అంటారు. అయితే ఇదే పవన్ గతంలో బిగ్గరగా మాట్లాడితే ఆయన ఆవేశపరుడని అంతా తలచే వారు. ఇక ఆయన పేరుని కొన్ని పార్టీలు పలికేందుకే సంకోచించే పరిస్థితి ఉండేది.కానీ ఇపుడు సీన్ మొత్తం మారింది. నిజంగా విశ్లేషించుకుంటే 2022 అక్టోబర్ నెలలో జనసేనానిగా పవన్ విశాఖలో పర్యటించారు. ఆ సమయంలో ఆయన మీద అప్పటి వైసీపీ ప్రభుత్వం నిర్బంధం విధించింది. ఆయన ఉంటున్న హెూటల్ వద్ద భారీ బందోబస్తుని పెట్టి మరీ ఆయనని కట్టడి చేయడానికి చూశారు. దానిని ప్రతిఘటించి మరీ ఆయన జనంలోకి వచ్చారు. ఆ సంఘటనతో పవన్ ఇమేజ్ ఒక్కసారిగా పెరిగిపోయింది.ఇక ఆ తరువాతనే టీడీపీ జనసేన దోస్తీ బాగా పెరిగింది. ఇక సరిగ్గా మరో ఏడాది అంటే 2023 సెప్టెంబర్ లో చంద్రబాబుని అరెస్ట్ చేయడంతో పవన్ బాబు కలసి కూటమి కట్టడానికి అది ఒక చోదక శక్తిగా మారింది. అలా నాటి నుంచి పవన్ ఏపీ రాజకీయాలో అత్యంత కీలకంగా మారిపోయారు. ఆయన లేనిదే పాలిటిక్స్ లేదు అన్నట్లుగా పరిస్థితి ఏర్పడింది.ఈ రోజున కేంద్రంలో బీజేపీ మూడవసారి అధికారంలోకి వచ్చిందంటే ఏపీ నుంచి ఎంపీల మద్దతు కారణం. అలా ఏపీలో కూటమి కట్టి గెలవడం వెనక పవన్ ఉన్నారని బీజేపీ భావించడం బట్టే ఆయనకు ఎక్కువ విలువ ఇస్తోంది అని అంటున్నారు. కేంద్రంలో ప్రధాని మోడీ హెూంమంత్రి అమిత్ షా కూడా పవన్ ని బలమైన శక్తిగా భవిష్యత్తులో ఏపీ రాజకీయాలకు ఆశా కిరణంగా కూడా భావిస్తున్నారు.ఇంకో వైపు చూస్తే పవన్ పిఠాపురంలో ఆవేశంతో చేసిన ప్రసంగం తరువాత కూటమి ప్రభుత్వం కూడా జోరు పెంచింది. పోలీసులు సోషల్ మీడియా యాక్టివిస్ట్ ల మీద యాక్షన్ కి దిగిపోయారు. ఇలా పవన్ కోరుకున్నదే ఒక విధంగా జరుగుతోంది.ఏపీలో సుదీర్ఘమైన అనుభవం కలిగిన చంద్రబాబు కూడా తొలిసారి ఎమ్మెల్యే అయి ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కి ఎక్కువ ప్రయారిటీ ఇస్తున్నారు అంటే కచ్చితంగా ఏపీ పాలిటిక్స్ లో పవన్ స్థానం బలంగా ఉందని చెప్పక తప్పదు అనే అంటున్నారు. అలాగే కేంద్ర హెూంమంత్రి అమిత్ షా సైతం పవన్ ని పిలిపించుకుని అపాయింట్మెంట్ ఇచ్చారు అంటే జాతీయ నేతలు సైతం ఆయన అవసరాన్ని గుర్తిస్తున్నారు అని అంటున్నారు.ఇక వైసీపీ అధినేత జగన్ నోటి వెంట పవన్ అన్న మూడు అక్షరాలు ఎపుడూ వచ్చేవి కావు. కానీ ఇపుడు ఆయన కూడా తమ మీడియా సమావేశాలలో ఒకటికి పది సార్లు ఆయన పేరు చెప్పాల్సి వస్తోంది అంటే పవన్ ఏపీ పాలిటిక్స్ లో ఎంతలా స్పేస్ సంపాదించుకున్నరో అర్థం అవుతోంది అని అంటున్నారు. ఇక్కడ ఒక్క మాటను అంతా అంగీకరిస్తున్నారు.ఏపీ పాలిటిక్స్ లో నిన్నా నేడూ రేపూ కూడా పవన్ లేకుండా ఆయన కాకుండా ఆయన ప్రమేయాన్ని పక్కన పెట్టి రాజకీయం చేసేది ఉండదనే అంటున్నారు. పవన్ కలయిక ఒకరికి ప్లస్ అయితే ఒకరికి మైనస్. అలాగే పవన్ ఎటు వైపు ఉంటే అటు వైపు విజయం అని అంటున్నారు. ఆయనకు విస్తారంగా ఉన్న అభిమాన గణం, అలాగే బలమైన సామాజిక వర్గం అండదండలు ఇవన్నీ కూడా ఆయన పొలిటికల్ ఇమేజ్ ని రెట్టింపు చేస్తున్నాయి. ఏపీ పాలిటిక్స్ లో ఆయన అవసరాన్ని అనివార్యం చేస్తున్నాయి.

## బెజవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో నిత్యాన్నదాన ట్రస్ట్ కి రూ 5 లక్షల చెక్ అందజేత



**విజయవాడ పశ్చిమనవంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపై నిత్యం జరిగే అన్నదానం కార్యక్రమంలో తాము భాగస్వామ్యం అవ్వాలని కోకా పేట, హైదరాబాద్ కు చెందిన తుమ్మల శ్రీనివాస్ సంపత్ శ్రీ అమ్మవారి దేవస్థానం తరుపున జరుగు అన్నదానం నిమిత్తం తుమ్మల శ్రీనివాస్ సంపత్, శ్రీ దుర్గ గార్ల పేరున అన్నదానం జరుపుటకు గాను ఆలయ ఈవో కె ఎస్ రామరావుని కలిసి రూ. 5,00,000/- లను చెక్కు రూపములో విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో ఎమ్. రత్న రాజు , దేవాదాయ శాఖ మంత్రి పి ఎస్ వివేక్ ఉన్నారు. అనంతరం వీరికి ఆలయ అధికారులు అమ్మవారి దర్శనం కల్పించి, వేదపండితులచే వేదార్వచనం కల్పించగా ఈవో అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం, చిత్రపటం, అందజేశారు.

## పోలవరంలో పారిశుద్ధ్య కార్మికులపై ప్రజలు ఆగ్రహం



**పోలవరం నవంబర్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)** పూతలపట్టు మండలం పోలవరం గ్రామ సచివాలయం ముందు శనివారం ఉదయం ఒక వీధి కుక్క మరణించింది. పారిశుద్ధ్య కార్మికులకు తెలపగా నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. సచివాలయం సెక్రటరీ జరీనకు చెప్పగా ఆమె సచివాలయ సిబ్బందికి ఈరోజు సెలవు దినం కావడంతో పని రోజుల్లో మాత్రమే పారిశుద్ధ్య కార్మికులు వస్తారని ఈ రోజు రావడం లేదని తెలిపారు. ఉదయం 6:30 గంటల నుండి సాయంత్రం 7 వరకు అయినా కుక్క మృతదేహం తీసేవారు లేరని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేసారు.

# ప్రపంచంలో అతిపెద్ద పార్టీ బీజేపీలో చేరండి

### హిందూ సంప్రదాయం, సనాతన ధర్మాన్ని కాపాదండంటూ.... బిజేపీ మీడియా ఇంచార్జి నడింపల్లి ప్రభు కుమార్ పిలుపు



**విజయవాడ పశ్చిమ నవంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రపంచంలో అతిపెద్ద పార్టీ బీజేపీలో చేరండిహిందూ సంప్రదాయం, సనాతన ధర్మాన్ని కాపాదండంటూ...... .శనివారం ఉదయం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం పాయికాపురం మండలంలోని కండ్రికలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న బిజెపి ఎన్టీఆర్ జిల్లా బీజేపీ మీడియా ఇంఛార్జ్ నడింపల్లి ప్రభుకుమార్ మాట్లాడుతూ భారతీయజనతాపార్టీకి ప్రతి 6 సంవత్సరాలకు ఒకసారి సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుందని, ఈ సభ్యత్వం 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారతీయ యువతీ యువకులు స్వీకరించ వచ్చని,అటల్ జీ శత జయంతి సందర్భంగా ఈ సారి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అటల్ జీ సభ్యత్వ నమోదు సంబరాలుగా జరుపుకు ంటున్నామని,భారతీయజనతాపార్టీలో చేరేవారు 8800002024



నెంబర్ కు మిస్డ్ కాల్ ఇవ్వాలని కుమార్ పిలుపునిచ్చారు. కాల్ కట్టైయిన తరువాత మీకు ఒక వెబ్ సైట్ మెసేజ్ వస్తుందని, వెబ్ సైట్ ను క్లిక్ చేస్తే ఒక ప్రొఫార్మా వస్తుందని,దాంట్లో మీ యొక్క పేరు చిరునామ తదితర వివరాలు ఎంటర్ చేసి ఫోటో అప్ లోడ్ చేసి సబ్మిట్ చేస్తే మీకు సభ్యత్వ నెంబర్ తో సహా మీకు సభ్యత్వ నమోదు గుర్తిపు కార్డ్ వస్తుందని వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రపంచంలోనే అతిపెద్ద పార్టీలో చేరండి దేశాభివృద్ధికి తోడ్పడండిబీజేపీ లో చేరండి సనాతన ధర్మాన్ని కాపాడండి .బీజేపీ లో చేరండి మన దేశ సంస్కృతి సంప్రదాయాలను కాపాడండి బీజేపీ లో చేరండి భారతదేశాన్ని విశ్వ గురువుగా నిలబెట్టండిబీజేపీ లో చేరండి ఉగ్రవాదాన్ని అరికట్టండి.బీజేపీ లో చేరండి అవినీతిని అరికట్టండి.బీజేపీ లో చేరండి నిరుద్యోగ యువతను కాపాడండి.బీజేపీ లో చేరండి స్వచ్ఛ భారత్ తో దేశాన్ని శుభ్రం చేయండి.బీజేపీ లో చేరండి విలువలతో కూడిన రాజకీయానికి తోడ్పడండి.బీజేపీలో చేరండి రౌడియిజాన్ని అంతం చేయండని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నరసింహనాయుడు,బిజెపి జిల్లా ఎస్ సి మోర్చా కోశాధికారి బాబురావు,బిజెపి పాయికాపురం మండలాధ్యక్షులు దామోదర్,మాజీ మండల అధ్యక్షులు జమలయ్య,పాయికాపురం బిజెపి మండల మహిళా మోర్చ అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి,పాయికాపురం మండల బిజెపి మైనార్టీ మోర్చా అధ్యక్షురాలు బాజి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీయే కూటమి తెదేపా ప్రభుత్వం 5 నెలల్లోనే రాష్ట్రంలో అలజడి సృష్టిస్తోంది

### వైసీపీ నాయకులు పోతిన వెంకట మహేష్ ధ్వజం



**విజయవాడ పశ్చిమ నవంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పాలించడం చేతకాక పాలన ,ఎలా చేయాలో తెలియక పోయినా బాగా పరిపాలన చేసిన జగన్మోహన్ రెడ్డి పై బురదజల్లే పనిని 5 నెలలుగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చేస్తున్నారని వైసీపీ నాయకులు పోతిన వెంకట మహేష్ అన్నారు. శనివారం విజయవాడలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన తనదైన శైలిలో గళమిప్పారు.అలజడులు అరాచకం అవినీతి ఆడపిల్లల మీద అఘాయిత్యాలు ఎటు చూసినా ఐదు నెలలుగా రాష్ట్రంలో జరుగుతున్నదని ఇదే కేంద్రంలో కీలకంగా ఉన్న తెలుగుదేశం జనసేన పార్టీలు నిధులు తీసుకొచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారనుకుంటే నీళ్ళ మట్టితో సరిపెట్టుకొని అప్పులు తీసుకుంటూ ఆనందంగా తలాడిస్తూ ప్రజల్ని మోసం చేస్తున్నారని కూటమి విధానాల వలన రాజకీయ శత్రుత్వాలకు బడి పిల్లలు బలవుతున్నారు. తల్లికి వందనం పథకం తలకిందులైంది. ప్రతి కుటుంబానికి 25 లక్షల రూపాయల వరకు ఆరోగ్యశ్రీ లబ్ధి ఎంతవరకు అందడం లేదని దుయ్యబట్టారు.సకల శాఖలకు మంత్రిగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కొత్త అవతారం ఎత్తారు గెలవక ముందే చంద్రబాబు హామీలు గెలిచాక ఇక ఉండవు రెడ్ బుక్ అమలు మీద పెట్టిన శ్రద్ధ



మహిళల రక్షణ మీద పెట్టకపోవడం విచారకరం రైతులు ఉన్నారన్న విషయాన్ని ఐదు నెలలుగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మర్చిపోయారని ఆరోపించారు. రైతులకు తుఫాను పంట నష్టం అందలేదు రైతు భరోసా ఊసే లేదు క్రాప్ లోన్స్ సవరించే విషయంలో బ్యాంకుల వారితో చర్చే జరగలేదు ట్విట్టర్లో తప్ప పెట్టుబడులు రాష్ట్రంలోకి రావడం లేదు ఎన్నికలకు ముందు యువత వ్యాపారానికి 10 లక్షల వరకు లోన్ ఇవ్వాలన్న పవన్ కళ్యాణ్ మంత్రి పదవులు రావంగానే ఆయన మాటలు మూగబోయాయన్నారు.బీసీలు డిమాండ్ చేస్తున్న కులగణనను కూటమి ప్రభుత్వం పక్కన పెట్టింది. నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరుగుతున్న ఒక్క మంత్రి మండల సమావేశం కూడా పెట్టలేదు. మద్యం పాలసీకి మాత్రం మంత్రి మండల సమావేశాలు ఏర్పాటు చేసి మరీ చర్చలు పెడుతున్నారు. నిరుద్యోగంలో యువత ఇబ్బంది పడుతుంటే వారికి ఉపాధి కల్పించడం కన్నా వారిని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేయడం మీదనే కూటమి ప్రభుత్వం దృష్టి సారించిందని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి చేపట్టిన ఐదు నెలల్లో మహిళల మీద నేరాలు పెరగడం మహిళల రక్షణ పట్ల వారి చిత్తశుద్ధిని తెలియజేస్తుందని ఇప్పటివరకు రాష్ట్రంలో 77 రేప్ లు,5 ఆత్మహత్యలు,7 మర్డర్లు జరగడం రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి తెలియజేస్తుందనిపోతిన ఆవేదన వ్యక్తంచేశారు.

# ఓటరు జాబితాలో కొత్త ఓటర్ల నమోదు- పరిశీలకులు ఎం నాయక్

**మచిలీపట్నం నవంబర్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)**ఓటర్ల జాబితాలో కొత్త ఓటర్ల నమోదు, చేర్పులు, మార్పులు పక్కాగా చేయాలని జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు, రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి,మత్స్యశాఖ కార్యదర్శి ముదావతు ఎం. నాయక్ బి ఎల్ ఓ లకు సూచించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం నగరానికి విచ్చేసిన ఓటర్ల జాబితా పరిశీలకులు కలెక్టరేట్లో ఎన్నికల అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన అనంతరం నగరంలోని శ్రీ పాండురంగ స్వామి ఉన్నత పాఠశాల లో 42 నుండి 45 సంఖ్య వరకు ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పరిశీలకులు ఓటర్ల దరఖాస్తులు స్వీకరణ, నమోదు, చేర్పులు, మార్పుల గురించి వివరాలను బూత్ స్థాయి అధికారులను అడిగి తెలుసుకున్నారు. బి ఎల్ ఓ మొబైల్ యాప్ ఉందని అందులో లాగిన్ అయి ఓటర్ నమోదు చేస్తామని వారు పరిశీలకులకు వివరించారు. ఆఫ్లైన్ దరఖాస్తుల కంటే ఆన్లైన్లో దరఖాస్తులు ఎక్కువగా వస్తున్నాయని వారు పరిశీలకులకు తెలిపారు. ఓటర్ల నుండి ఆధార్ కార్డు తీసుకుంటున్నారా లేదా అని విచారించి డూప్లికేట్ ఓటర్లను ఎలా



గుర్తిస్తున్నారని ఆరా తీయగా ఆధార్ కార్డులు అందరూ ఇవ్వడం లేదని, ఇంటిపేరు, ఇంటి చిరునామా ఆధారంగా డూప్లికేట్ ఓటర్లను గుర్తించి తొలగిస్తున్నామని, అలాగే చనిపోయిన ఓటర్లను కూడా తొలగిస్తున్నామని బిఎల్వోలు పరిశీలకులకు వివరించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో పరిశీలకుల వెంట సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, మచిలీపట్నం ఆర్డిఓ కే. స్వాతి, తహసిల్దారు మధుసూదన్, బిఎల్వోలు పవన్ కుమార్, రమ్య, శివరామకృష్ణ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్యానికి విశేష స్పందన



**కుప్పం :నవంబర్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)**కుప్పం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని స్థానిక పిఈఎస్ ఆసుపత్రి వారి సౌజన్యంతో శనివారం కుప్పంలో ఏర్పాటు చేశారు. దీర్ఘకా లిక కంటి సమస్యలు ఉన్నటువంటి వృద్ధులు, మధ్య వయస్సు వారు వంద మంది పాల్గొనగా అందులో 21 మందిని శస్త్ర చికిత్సకు సిఫార్సు చేశారు. ప్రతి నెల 2వ శనివారం నాడు లయన్స్ క్లబ్ ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి భోజన ఏర్పాట్లు చేశారు.

## నాలుగు నెలలకే ప్రజలపై విద్యుత్ భారమా



**ఉరవకొండ:నవంబర్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)** కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ఉరవకొండలోని విద్యుత్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. ఈ సందర్భంగా నాయకులు సోనియా శీనా, అబ్బాస్, చంద్ర, హరి మాట్లాడుతూ.. సూపర్ సిక్స్ పథకాల పేరుతో ఉచిత పథకాలు ప్రకటించి, వాటిలో భాగంగా ఫ్రీ గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేసిన వెంటనే, విద్యుత్ ఛార్జీల రూపంలో వసూలు చేయటం సరికాదు అన్నారు. పెంచిన విద్యుత్ ఛార్జీల నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## శ్రీ కాళీ కృష్ణ భగవాన్ ఆశ్రమంలో ఈ నెల 9 నుండి 16 వరకూ సప్తాహ మహోత్సవాలు





**విజయవాడ పశ్చిమ నవంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలో ఉన్న సి వి ఆర్ పై ఓవర్ బ్రిడ్జి పక్కనున్న శ్రీ కాళీ కృష్ణ భగవాన్ ఆశ్రమంలో శ్రీకాళీ కృష్ణ భగవాన్ జయంతి ఉత్సవాలు సందర్భంగా సప్తాహ మహోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమైయ్యాయి. నగరంలో నలు ప్రాంతాల్లో నుండి తరలివచ్చిన భక్తులు ఆశ్రమంలో భక్తి కీర్తనలను ఆలపించారు. స్వామి భజనలలో, భక్తి గీతాలతో ఆశ్రమ ప్రాంగణం మారుమోగింది. ఆశ్రమం నిర్వాహకులు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ సందర్భంగా ఆశ్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.నిమ్మల వెంకట నారాయణ, రామానుజమ్మ ల కుమారుడు నిమ్మల వెంకట సుబ్బారావు, పల్లా రామచంద్రరావు చంద్రమ్మ ల కుమార్తె సీతామహాలక్ష్మి, తదితరులు ఈ సందర్భంగా కాళీ కృష్ణ భగవాన్ ఆశ్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వందలాది మంది భక్తులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

## బాల సైదా బాబా 11వ ఉరుసు గంధం మహోత్సవం




**జగ్గయ్యపేట నవంబర్ 9 (వార్తప్రభ)** జగ్గయ్యపేట మండలంలోని వి ఎస్ పి టౌన్ షిప్ గేటు ఎదురుగా అగ్రహారం గ్రామంలో వేంచేసి ఉన్న బాల సైదా బాబా వారి 11వ గంధం ఉరుసు మహోత్సవం ఆదివారం జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా నవంబర్ 10 ఆదివారం రాత్రి 8 గంటలకు గంధం ఉత్సవం జరుగునని. షేక్ మౌలాలి ఇంటి వద్ద నుండి గంధం ప్రారంభం అవుతుందని. బాల సైదా సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరుగుతుందని వివరాలకు బాల సైదా సేవా సమితి అధ్యక్షులు షేక్ కాజా 9704166201 నెంబర్ ని సంప్రదించాలని కోరారు.

## విద్య, వినోదం, విజ్ఞానం మిశ్రమం శ్రీ గాయత్రి



**పొదలకూరు నవంబరు 09 (వార్తాప్రభ)** తమ స్కూల్ లో విద్యతో పాటు వినోదం, విజ్ఞానాన్ని విద్యార్థులకు సమపాళ్ళలో అందిస్తున్నామని, అందుకే తమ చిన్నారులు అన్ని రంగాల్లో ముందంజలో వుంటారని శ్రీ గాయత్రి స్కూల్ కరస్పాండెంట్ చైతన్య కుమార్ రెడ్డి అన్నారు. శనివారం విద్యార్థులందరికి తిరుపతి విహారయాత్రకు తీసుకెళ్లారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు విహారయాత్రలు కూడా చాలా ముఖ్యమన్నారు. విహారయాత్రల ద్వారా విషయ పరిజ్ఞానం మరింత పెరుగుతుందన్నారు. ఒక్కో చారిత్రక ప్రదేశాన్ని విద్యార్థులకు చూపిస్తూ వాటి విశిష్టతను వివరిస్తూ చెబితే విద్యార్థులు వాటిని జీవితాంతం గుర్తుపెట్టుకుంటారన్నారు. నేడు తిరుపతి విహారయాత్రలో భాగంగా విద్యార్థులకు రేణిగుంట విమానాశ్రయం, కపిలతీర్థం క్షేత్రం, సైన్స్ మ్యూజియం, జూ-పార్క్, చంద్రగిరి కోట ప్రదేశాలను చూపించడం జరిగిందన్నారు. విద్యార్థులు ఆసక్తిగా పలు విషయాలు నేర్చుకున్నారన్నారు. తమ స్కూల్లో చదువుతో పాటు, విజ్ఞానం, వినోదం, సాంస్కృతిక కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రబాబు, వైస్ ప్రిన్సిపాల్ ఏడుకొండలు, ఉపాధ్యాయులు కామాక్షి, జెస్సీ, లత, ప్రసన్న, సుమలత, వెంకటేశ్వర్లు, వెంకట రమణ, బాబు, శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిత్తూరులో అంబరాన్నంటిన సంబరాలు

**చిత్తూరు నవంబర్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)** జిల్లా కేంద్రం చిత్తూరులోని స్థానిక పిసిఆర్ సర్కిల్లో శనివారం సాయంత్రం సంబరాలు నిర్వహించారు. సీఎం చంద్రబాబు కటారి హేమలతకు చూడా చైర్మన్ గా బాధ్యతలు అప్పగించడంతో ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఆమె మాట్లాడుతూ చిత్తూరు అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు. సంబరాల్లో ట్రాఫిక్ కాస్త ఇబ్బందిగా మారడంతో స్థానిక వాహనదారులు అసహనం వ్యక్తం చేశారు.

# అమరావతి పర్యాటక రంగానికి సీప్లేన్ ఒక మణిహారం

● విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ● తన ప్రసంగంలో ఎంపి కేశినేని పనితీరును కొనియాడిన సీఎం




**విజయవాడ పశ్చిమ నవంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అధికారంలోకి వచ్చిన నాలుగైదు నెలల్లోనే రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు వరల్డ్ రికార్డ్స్ సృష్టించి రాష్ట్రానికి గిన్నిస్ బుక్ లో చోటు దక్కే విధంగా కృషి చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు సొంతం. సీఎం చంద్రబాబు విజనరీలో భాగంగా



అమరావతి రాజధాని ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ప్రారంభించిన సీ ప్లేన్ విజయవాడకి ఒక మణిహారం అని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. పున్నమి ఘాట్ వద్ద కృష్ణానదీ తీరాన విజయవాడ - శ్రీశైలం మధ్య సీ ప్లేన్ ప్రారంభోత్సవ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. కేంద్ర పౌరవిమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు సహకారంతో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగటం ఎంతో ఆనందంగా వుందన్నారు. కేంద్రం సహకారంతో మరెన్నో కార్యక్రమాలు రాష్ట్రంలో అమలు కానున్నాయన్నారు. విజయవాడ కృష్ణా నదీ తీరాన సీ ప్లేన్ ప్రారంభించటం విజయవాడ , అమరావతి ప్రాంత ప్రజలకు గర్వకారణమని తెలిపారు. పలు దేశాలలో పర్యాటక రంగాన్ని కొత్త మలుపు తిప్పిన సీ ప్లేన్ లు రాష్ట్రంలో ప్రారంభం కావటం ఆహ్వానించదగ్గ పరిణామన్నారు. సీ ప్లేన్స్ ప్రాజెక్టుతో విజయవాడ శ్రీశైలం మధ్య ఆధ్యాత్మిక బంధం ఏర్పడుతుందని పేర్కొన్నారు. మరో మూడు నెలల్లో అందుబాటులోకి రాబోయే సీ ప్లేన్ ద్వారా భక్తులు ఒకే రోజులో అమ్మవారి దర్శనం, శ్రీశైలంలోని శ్రీభ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామిని దర్శించుకునే భాగ్యం కలుగుతుందన్నారు.
ఈ కార్యక్రమానికి విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ కేంద్ర పౌరవిమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తో కలిసి పాల్గొన్నారు. వీరిద్దరూ ముందుగా సీ ప్లేన్ ను ఎక్కి పరిశీలించారు. అనంతరం ప్రాంగణానికి విచ్చేసిన సీఎం చంద్రబాబు నాయుడుకి ఎంపి కేశినేని శివనాథ్ మంత్రులు, అధికారులతో కలిసి స్వాగతం పలికారు.

**సీఎం ప్రశంసలు** సీఎం చంద్రబాబు నాయుడు సీ ప్లేన్ ప్రారంభోత్సవ సభలో ప్రసంగిస్తూ " గత విజయవాడ ఎంపి ఎప్పుడు, ఏ పనికి తిరిగే వాడు కాదు...చిన్న ఈవెంట్ నుంచి ఏ పని జరిగినా ముందుండే వ్యక్తి విజయవాడ ఎంపి...అలాంటి ఎంపి కేశినేని చిన్ని " అంటూ కొనియాడారు.

## కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

● ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి



**కనిగిరి నవంబర్ 9 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రికి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సారథ్యంలో విరాళాల వెల్లువ కొనసాగుతుంది. అందులో భాగంగా శనివారం ఆర్ అండ్ డి ఇనిస్ట్యూట్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున మువ్వా రంగసాయి, మువ్వారంగా, మరియు పెన్నా గురవయ్య కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి 50 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి అందరూ భాగస్వాములు అవుతున్నారని, ప్రకాశం జిల్లాలోనే కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిని కార్పొరేట్ ఆసుపత్రిగా తీర్చిదిద్దే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని, 50 వేల రూపాయలు విరాళంగా ఇచ్చిన ఆర్ అండ్ డి ఇనిస్ట్యూట్ వారిని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అభినందించారు.

## మోటమర్రి శ్రీదేవికు కన్నీటి వీడ్కోలు

● అంతిమయాత్రలో పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం నవంబర్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం మాజీ మున్సిపల్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ నాయకుడు మోటమర్రి బాబా ప్రసాద్ సతీమణి శ్రీదేవికి కన్నీటి వీడ్కోలు పలికారు. ఆమె అంతిమయాత్రలో మంత్రి పాల్గొని పాడిన మోసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ దుఃఖాన్ని వెళ్లబుచ్చారు. నగరంలో ఉన్న ప్రముఖులు ఈ అంతిమయాత్రలో పాల్గొని దుఃఖంలో ఉన్న కుటుంబానికి బాసటగా నిలిచి ఓదార్చారు. అందరితో కలివిడిగా ఉండి మంచి మనసు కలిగిన మహిళగా గుర్తింపు పొందిన మోటమర్రి శ్రీదేవి మరణం కుటుంబానికి తీరని లోటు అని ఆమె భౌతికంగా మనతో లేకపోయినా మానసికంగా కుటుంబ సభ్యులతోనే ఉంటుందని కొందరు మహిళలు ఆమెతో ఉన్న అనుబంధాన్ని, జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పార్టీలకతీతంగా పుర ప్రముఖులు, కూటమి నాయకులు, కార్యకర్తలు అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ అంతిమయాత్రలో ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, రాష్ట్ర బీసీ నాయకులు కొనకళ్ళ జగన్నాథరావు (బుల్లయ్య), జనసేన పార్టీ నాయకులు బండి రామకృష్ణ, వేమూరి ఈశ్వర సుహన్ హన్ ఈశ్వర్ రెసిడెన్సి అధినేత, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్, గోపు సత్యనారాయణ మాజి మార్కెట్ యార్డ్ చైర్మన్, కుంచా నాని, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇలియాస్ భాష, తెలుగుదేశం పార్టీ బీసీ వడ్డెర సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు వేముల దుర్గారావు, శివరాత్రి నాగరాజు, బత్తుల దుర్గారావు, మురార సుబ్రమణ్యం, కాసాని గణేష్ కుమార్, మాదివాడ రాము, గడ్డం రాజు, కర్రీ మహేష్ పాల్గొన్నారు

## మామిడి రైతుల అభివృద్ధికి సహకారం అందిస్తాను

● విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)
● ఎంపిని కలిసిన రెడ్డి గూడెం రైతు ఉత్పత్తి దారుల సంఘం(ఎఫ్ పి సి) సభ్యులు

**విజయవాడ పశ్చిమ నవంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రైతు ఉత్పత్తి దారుల సంఘం సభ్యుల అభివృద్ధికి ఎప్పుడు అండగా వుంటానని ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు. గన్నవరం నుంచి మామిడి కాయలు విదేశాలకు ఎగుమతి చేసే విధంగా కేంద్ర పౌరవిమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తో మాట్లాడతానని చెప్పారు. ఎయిర్ కార్గో లో ఎగుమతి చేసేందుకు కావాల్సిన దిగుబడి పెంచాలని సూచించారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ శనివారం మైలవరం నియోజకవర్గం రెడ్డి గూడెం మండలానికి చెందిన ఎఫ్.పి.సి సభ్యులు ఎంపి కేశినేని శివనాథ్ ను కలిసి నాణ్యత గల మామిడికాయులు పండించేందుకు ఫ్రూట్స్ కవర్స్, ప్లాస్టిక్ ట్రేలు, దాపోలీ హార్వెస్టర్లు లకు ప్రభుత్వం తరుపున సబ్సిడీ ఇప్పించాలని రెడ్డి గూడెం రైతు ఉత్పత్తి దారుల సంఘం (ఎఫ్.పి.సి) సభ్యులు ఎంపి కేశినేని శివనాథ్ కోరారు. తాము పండించిన మామిడికాయలు ఎంపి కేశినేని శివనాథ్ కి చూపించి వాటి నాణ్యత, పండించే విధానం వివరించటం జరిగింది. అలాగే ప్రస్తుతం రెడ్డి గూడెం మండలంలోనే క్వాలిటీ మ్యాంగోస్ ఉత్పత్తి కోసం ఫ్రూట్ కవర్స్ వాడటం జరుగుతుందని, ఆ ఫ్రూట్స్ కవర్స్ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో వాడే విధంగా అవగాహన కల్పిస్తే నాణ్యత గల



మామిడి కాయల ఉత్పత్తి పెరిగే అవకాశం వుంటుందని ఎంపి కేశినేని శివనాథ్ కి తెలిపారు. రెడ్డిగూడెంలో ఆగిపోయిన ఇంటిగ్రేటెడ్ ప్యాక్ హౌస్ ను త్వరగా ప్రారంభించేందుకు కృషి చేయాలని ఎఫ్.పి.సి సభ్యులు ఎంపి కేశినేని శివనాథ్ ను కోరారు. రైతుల సమస్యలపై ఎంపి కేశినేని శివనాథ్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్.పి. సి డైరెక్టర్స్ చేబ్రోలు కృపారాజు, కొండపల్లి పరమేశ్వరరావు, ఎఫ్.పి. సి సభ్యులు చేబ్రోలు శ్రీనివాసరావు, సి.హెచ్. నాగప్రసాద్, కొండపల్లి మణి కంఠ, అడపా బసవయ్య, సి.హెచ్. రాజు, సి.హెచ్. సాంబశివ రావు, హార్టికల్చరల్ అధికారి నరేంద్ర కుమార్, ఫ్రూట్ టెక్ కంపెనీ అధినేత అప్పారావు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ను కలిసిన ఏసీఏ అధ్యక్షుడు,ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)



**విజయవాడ పశ్చిమ నవంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ శనివారం గవర్నర్ బంగ్లాలో గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ను కలిశారు. ఏసీఏ తరుపున గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ కు వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలోని పలు యూనివర్శిటీలో ఏసీఏ తరుపున క్రికెట్ మైదనాల అభివృద్ధి కొరకు అనుమతి ఇవ్వాల్సిందిగా వినతి పత్రంలో కోరటం జరిగింది. అలాగే ఏసీఏ రాష్ట్రంలో క్రికెట్ డెవలప్మెంట్ కోసం ఏలాంటి చర్యలు తీసుకోనుందనే విషయాలు ఏసీఏ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ వివరించారు. కేశినేని శివనాథ్ అభ్యర్థన పై గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఏసీఏ సెక్రటరీ సానా సతీష్, కోశాధికారి దండమూడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఆశయం సరైనదైతే విజయం మన ముందు తలవంచుతోంది- మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం నవంబర్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)** మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ (ఏంఎస్ఏంఈ) ఉద్యం సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గనుల, భూగర్భ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ అగ్గిపెట్టెలో పట్టేంత చీరను తయారు చేసిన చరిత్ర మన భారతీయులది అని అన్నారు. కాలానుగుణంగా వచ్చిన మార్పులతో అనేకానేక చేతి వృత్తులు దెబ్బతిన్నాయి, మచిలీపట్నం అంటే ఒకప్పుడు పడవల తయారీకి ప్రపంచ ప్రఖ్యాతిగాంచింది. ప్రస్తుతం కాలానుగుణంగా వచ్చిన మార్పులను అందిపుచ్చుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. పారిశ్రామిక విధానాల్లో మార్పులను చైనా అందిపుచ్చుకుని ప్రపంచంలోని ప్రతి ఇంట్లో కూడా చైనా వస్తువు ఉండేలా వ్యవస్థ ఎదిగిందనీ ప్రస్తుతం ప్రధాని నరేంద్ర మోదీ కూడా అదే స్థాయి ఆలోచనలతో ముందుకు వెళ్తున్నారన్నారు ప్రతి ఇంట్లో కూడా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడం ద్వారా మాత్రమే దేశాభివృద్ధి సాధ్యమని మంత్రి అన్నారు. ప్రభుత్వాల నుండి అందే ఆర్థిక సాయాన్ని ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు వినియోగించుకోవాలి అని సూచించారు. గతంలో బీసీ కార్పొరేషన్ల ద్వారా వేల కోట్లు సబ్సిడీలుగా ప్రభుత్వం అందించిందని, కొంత మంది వినియోగించుకుంటే.. మరికొంత మంది వినియోగించుకోలేకపోయారు అని బందరు పోర్టును 2025 నాటికి పూర్తి చేస్తాం.. తద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు



పుష్కలంగా రాబోతున్నాయి యువత పక్క రాష్ట్రాలకు తరలి వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. ఆశయం సరైనదైతే.. విజయం మన ముందు తల వంచుతుందనే ఉదాహరణలున్నాయి ప్రపంచంలో ఉన్న పారిశ్రామిక వేత్తలంతా కూడా చిన్నగా మొదలైన వారే అని స్ఫూర్తిని నింపారు. మనలో ఉండాల్సింది కేవలం పట్టుదల, అవగాహన, ఓపిక మాత్రమే నాని కష్టబడడంకాలువల్లోంచి తీసిన గుర్రపు డెక్కతో అనేకానేక గృహోపకరణాలు తయారు చేస్తున వారికోసం త్వరలోనే మచిలీపట్నంలో ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేసి స్వయం ఉపాధి యూనిట్లకు అండగా నిలుస్తాం అని అన్నారు.

## వెంకటరెడ్డి పల్లిలో టిడిపి సభ్యత్వ నమోదు




**కలువాయి నవంబరు 09 (వార్తాప్రభ)** మండలంలో టిడిపి సభ్యత్వం నమోదు టిడిపి నాయకులు వేగవంతం చేశారు. కలువాయి మండలంలోని వెంకటరెడ్డిపల్లి గ్రామం నందు వెంకటగిరి శాసనసభ్యులుకురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు గ్రామంలో ఇంటింటా తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలువాయి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గడ్డం కిశోర్ రెడ్డి చల్లా శివ రెడ్డి వెంకటరెడ్డిపల్లి టిడిపి అధ్యక్షుడు బొల్లు సుదర్శన్ మరియు వెంకటరెడ్డి పల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆక్టోపస్, పోలీసు దళాల మాక్ ఆపరేషన్

**రేణిగుంట: నవంబర్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)** రేణిగుంట విమానాశ్రయంలో ఆక్టోపస్, పోలీస్ దళాలు శనివారం మాక్ ఆపరేషన్ నిర్వహించారు. విమానాశ్రయంలో ఎదైనా అవాంచనీయ ఘటనలు, ఉగ్రమూకలు దాడికి పాల్పడితే సిబ్బంది, ప్రయాణికులు, సందర్శకులు ఎంత అప్రమత్తంగా వ్యవహరించాలో మాక్ డ్రిల్ నిర్వహించారు. రేణిగుంట డిఎస్పీ శ్రీనివాసులు, అక్టోపస్ డిఎస్పీ కృష్ణ, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## ఘనంగా - రోటరాక్ట్ జోనల్ కాన్ఫెరెన్స్ (జోన్ - 3)

**విజయవాడ పశ్చిమ నవంబర్ 9 (వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ వన్ టౌన్లోని పొట్టి శ్రీరాములు చలమాది మల్లికార్జున రావు కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ(అటానమస్)లో శనివారం రోటరాక్ట్ జోనల్ కాన్ఫరెన్ను (జోన్-3) కళాశాలలోని రోటరాక్ట్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం ఎంతో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా విచ్చేసిన కళాశాల కార్యదర్శి సిఏ అమర సుధీర్ , కోశాధికారి కాజా రాఘవయ్య ,జి.కిషోర్ , కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సురేష్ బాబు , గౌరవ అతిథిగా రావూరి సుబ్బారావు(దత్తా), పి.డి.జి.యం.వి.ప్రసాద్ , డి. ఆర్. ఆర్ హర్షితా , కళాశాల రోటరాక్ట్ క్లబ్ ఫ్యాకల్టీ కోర్డినేటర్ డాక్టర్ పి.నరేష్ జ్యోతి ప్రజ్వలనచేశారు. అనంతరం తనూజా బృందం క్లాసికల్ డ్యాన్సో మొదట కార్యక్రమాన్ని ఎంతో దిగ్విజయంగ ప్రారంభించారు. ముఖ్య అతిధి కళాశాల కార్యదర్శి సిఏ అమర సుధీర్ మాట్లాడుతూ విద్యార్థుల పలువిధమైన సేవా కార్యక్రమాలలోమా వంతు కృషి చేస్తున్నామని చెప్పారు. కళాశాల శాధికారి కాజా రాఘవయ్య మాట్లాడుతూ విద్యార్థులు యువ ఉత్సాహంతో పలు సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని తద్వారా సంఘానికి మేలు కలుగుతుందని అన్నారు. ప్రెసిడెంట్ రోటరిక్లబ్ విజయవాడ జి.కిషోర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు పలు రంగాలలో ప్రగతిని సాధించాలని తెలియజేశారు. గౌరవ అతిథిగా విచ్చేసిన రావూరి సుబ్బారావు మాట్లాడుతూ రోటరాక్ట్ క్లబ్ లో నిర్వహించే వివిధ సేవాకర్యాక్రమాలను వివరిస్తూ విద్యార్థులు విలువలతో పాటు నైపుణ్యాలను అందిపుచుకున్ని అంతర్జాతీయం గా ఎదగాలనితెలియజేస్తూ రోటరీ క్లబ్ మరియు రోటరాక్ట్ క్లబ్ల సమన్వయాన్ని వివరించి ఉత్సాహం నింపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సురేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు సేవా కార్యక్రమాలు మరిన్ని చేయాలనిప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఆర్.ఏ.సి. చైర్మన్ జగదీష్ మాట్లాడుతూ జోన్-3లోనిరోటరాక్ట్ క్లబ్ యొక్క పనితీరును వివరించారు. కరంభీర్ కౌర్ మాట్లాడుతూ విద్యార్థుల స్టడీ అబ్రాడ్ అంశంపై వివరించారు. డి.ఆర్.ఆర్ హర్షితా మాట్లాడుతూ డ్రిస్టిక్ట్ - 3020లో అవలంబిస్తున్న కార్యక్రమాలను







వివరించారు .జోనల్ రోటరాక్ట్ రిప్రెజంటేటివ్ జోన్స్-3లో జరుగుతున్న రోటరాక్ట్ కార్యక్రమాలను వివరించారు. ఆతిథ్య క్లబన ప్రెసిడెంట్ అర్షిత్ భరద్వాజ్, సెక్రటరీ అచ్యుతా ఈ కాన్ఫెరెన్సో పాల్గొన్న పి.వి.పి సిద్ధార్థ రోటరాక్ట్ క్లబ్, రోటరాక్ట్ క్లబ్బెజవాడ, విజయవాడ మిడ్ టౌన్ రోటరాక్ట్ క్లబ్, విజయవాడ రోటరాక్ట్ క్లబ్, ఫాల్గుణ క్షేత్రం రోటరాక్ట్ క్లబ్ల నుండి వచ్చిన315 మంది రోటరాక్ట్ సభ్యులకు సాధా రంగా ఆహ్వానించి, ఉత్తమ ప్రతిభ కనపరచిన వారికి అవార్డులను అందజేశారు. కళాశాల రోటరాక్ట్ క్లబ్ ఫ్యాకల్టీ కోర్డినేటర్ డాక్టర్ పి. నరేష్ మాట్లాడుతూ ఈ కాన్ఫెరెన్సు ఎంతో ఘనంగానిర్వహిం చుకోవడానికి కళాశాలలో వేదికను మరియు మంచి వాతావరణాన్ని ఏర్పాటు చేసినందులకు మరియు అన్నికార్యక్రమాలలో సహాయసహకాలను అందిస్తున్నందులకు కళాశాల యాజమాన్యనికి, విభాగాధిపతులకు, అధ్యాపకులకుమరియు ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించినందుకు తోడ్పడిన స్పాన్సర్కు కృతజ్ఞతలు తెలిప్పారు. ఈ కార్యక్రమంలోఐ.పి. డి.ఆర్.ఆర్ పి.భాను పూజిత్, సుందర్ రెడ్డి బత్తుల, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సురేష్ బాబు , ఈ.ఈ.ఈవిభాగాధిపతి డాక్టర్ ఎ.బాలకృష్ణ, విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం పట్టివేత



**ఇబ్రహీంపట్నం నవంబర్ 09(వార్తా ప్రభ ప్రతినిధి):-** ఇబ్రహీంపట్నం ప్రసాద్ నగర్ లో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం ను ఇబ్రహీంపట్నం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న రేషన్ బియ్యం సుమారుగా 500 కాలేజీలకు పైగా ఉండవచ్చని అంచనా. ప్రభుత్వ ముద్రతో ఉన్న సంచులు నిల్వ నిలువ చేసారు అక్రమార్కులు. రేషన్ డిపో మరియు, పంపిణీ పెణీ వాహన దారులపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎవరు నిలువ చేశారు అని వివరాలు సేకరిస్తున్నారు అధికారులు. ఎంత కట్టడి చేస్తున్నా అక్రమ రేషన్ నిల్వలు రవాణా ఆగటం లేదు. అధికారులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి... ఉక్కు పాదం మోపితే గాని అక్రమ రేషన్ వ్యాపారం ఆగదని ప్రజలు వాపోతున్నారు. పట్టుకున్న బియ్యాన్ని పోలీస్ స్టేషన్కు తరలించారు.

## తల్లిదండ్రులు ఘనులు



అమ్మానాన్నల కంటే
చూడ స్వర్గమెక్కడుంది!
వారి త్యాగానికి మించి
భువిని శ్రేష్ఠమైనదేది!
కనిపించే ఇలవేల్పులు
కనిపెంచే మహనీయులు
తల్లిదండ్రుల సేవలు
చేసుకుంటే దీవెనలు
సదనంలో రవిచంద్రులు
బాధ్యత గల కన్నవారు
అమూల్యమైనవి ప్రేమలు
ఎవ్వరూ సాటిరారు
తల్లిదండ్రులు మనసులు
కష్టబెట్ట కూడదోయ్!
అవసాన సమయంలో
అలక్షం చేయరాదోయ్!

**-గద్వాల సోమన్న,**
9966414580

## ఆర్టీసీ బస్సు సర్వీసు ప్రారంభించిన ఎమ్మెల్యే



**నెల్లూరు:నవంబర్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)** గంగాధర నెల్లూరు నియోజకవర్గం పాలసముద్రం మండలం నరసింహాపురం పంచాయతీ టీవీ ఎన్ఆర్ పురం గ్రామం నుంచి బెంగళూరుకు నూతనంగా ఆర్టీసీ బస్సు సర్వీసును శనివారం ఎమ్మెల్యే వీఎం థామస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి చిట్టిబాబు నాయుడు, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జగదీష్, డిపో మేనేజర్ రూపశ్రీ, అసిస్టెంట్ మేనేజర్ ఆల్ఫా, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళల అఘాయిత్యాల పై

# శక్తి తాండవం



పాఠశాలలలో బాలికలకు చట్టాల పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. శక్తి టీమ్ ఏర్పాటు చేయడం యొక్క ముఖ్య ఉద్దేశ్యం మహిళలు, బాలికలపై జరిగే అఘాయిత్యాలను నిరోధించడానికి, వేధింపులకు గురిచేసే వారిని కట్టడి చేయడానికి, మిస్సింగ్ మహిళల కేసులను చేధించేందుకు, బాల్య వివాహాలను అరికట్టేందుకు, తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్యలకు పాల్పడే



**మచిలీపట్నం నవంబర్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)** మహిళలు, చిన్నారుల రక్షణ, వారి భద్రతే మా ప్రధాన ధ్యేయం – జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు నేడు సమాజంలో మహిళలు, విద్యార్థినులు, చిన్నారులపై జరుగుతున్న లైంగిక దాడులు, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ ఇతర నేరాలు నుంచి రక్షణ కల్పించి వారికి సత్వర న్యాయం అందించేందుకు జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు జిల్లాలో మహిళ పోలీసు సిబ్బందితో శక్తి టీమ్ లను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా శక్తి టీం పోలీసులను పచ్చ జెండా ఊపి ప్రారంభించారు జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ,తో కలిసి జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కృష్ణా జిల్లాలో నివసించే మహిళలు మరియు ఆడపిల్లల రక్షణ కొరకు శక్తి టీమ్స్ ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ ని అభినందించి, శక్తి టీమ్ కొరకు నియమించబడిన మహిళా పోలీస్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. శక్తి టీమ్ ఏర్పాటు చేయడం కృష్ణా జిల్లాకి వన్నె తెచ్చే కార్యక్రమంగా అభివర్ణించారు. ఈవ్ టీజింగ్ అరికట్టడానికి ఇలాంటి శక్తి టీమ్ యొక్క అవసరం ఎంతైనా ఉందని, అంతేకాకుండా నవంబర్ 9 వ తేదీన లీగల్ సర్వీసెస్ అథారిటీ యాక్ట్ చేయబడిందని, ప్రతి సంవత్సరం నవంబర్ 9 వ తేదీన జాతీయ న్యాయ సేవ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని, అదే రోజు శక్తి టీమ్స్ ను ఏర్పాటు చేసి ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఇటీవల కాలంలో మహిళలపై బాలికలపై జరిగే నేరాలు తగ్గించడానికి, మహిళల రక్షణ కొరకు శక్తి టీమ్స్ ఏర్పాటు చేయడం అనేది చాలా బాగుందని, జిల్లా ఎస్పీ ఈ శక్తి టీమ్ ను ఏర్పాటు చేసి మహిళలకు రక్షణ కల్పించడం ద్వారా వారికి భరోసా కల్పించడం అభినందనీయమని అన్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యొక్క మొట్టమొదటి ప్రాధాన్యత మహిళల భద్రత అనీ, మహిళలలో ఆత్మస్థైర్యం నింపాలన్న లక్ష్యంతో కృష్ణాజిల్లా పోలీస్ వారి ఆధ్వర్యంలో శక్తి టీమ్స్ ను ఏర్పాటు చేసినట్లు, ప్రతి శక్తి టీమ్ వాహనం ద్వారా మహిళా పోలీస్ సిబ్బంది కళాశాలలు, పాఠశాలలు, బస్టాండ్లు, రైల్వే స్టేషను,పబ్లిక్ ప్లేసెస్ లో గస్తీ తిరుగుతూ ఉంటారని, 112 టోల్ ఫ్రీ నెంబరు ద్వారా ఏదైనా ఫిర్యాదు అందుకున్న వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని అవసరమైన చర్యలు చేపడతారని, కేవలం రక్షణ చర్యలకే పరిమితం కాకుండా కళాశాలలు, పాఠశాలలలో బాలికలకు చట్టాల పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. శక్తి టీమ్ ఏర్పాటు చేయడం యొక్క ముఖ్య ఉద్దేశ్యం మహిళలు, బాలికలపై జరిగే అఘాయిత్యాలను నిరోధించడానికి, వేధింపులకు గురిచేసే వారిని కట్టడి చేయడానికి, మిస్సింగ్ మహిళల కేసులను చేధించేందుకు, బాల్య వివాహాలను అరికట్టేందుకు, తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్యలకు పాల్పడే వారికి భరోసా కల్పించేందుకు ఈ ప్రత్యేకమైన శక్తి టీమ్ ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కృష్ణా జిల్లాలో మచిలీపట్నం శక్తి పటాలకు ఎంతో ప్రాముఖ్యత మరియు చరిత్ర ఉందని, శక్తి అనే పదం అన్నింటికంటే బలమైన దైవ భావన అని అర్థం వస్తుందని, అదేవిధంగా మహిళలు కూడా శక్తికి స్వరూపాలుగా పూజించబడతారు కాబట్టి ఈ శక్తి టీమ్ యొక్క లోగోను ప్రత్యేకంగా రూపొందించడం జరిగిందని, 20 వాహనాలతో 40 మంది మహిళా పోలీసు సిబ్బందితో ప్రత్యేకంగా ఈ శక్తి టీమ్ ను ఏర్పాటు చేసి ప్రారంభించడం జరిగిందని, రాబోయే రోజుల్లో మరికొన్ని ద్విచక్ర వాహనాలు ఫోర్ వీలర్స్ ను అందుబాటులోకి తీసుకువచ్చి ఈ శక్తి టీమ్ ను మరింత బలోపేతం చేయడం జరుగుతుందని, తద్వారా కృష్ణా జిల్లాలో బాలికలపై మహిళలపై జరిగే నేరాలను మరింత తగ్గించగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ మాట్లాడుతూ శక్తి టీమ్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో శక్తి టీమ్ ను ఏర్పాటు చేసి ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, తాను ఢిల్లీ యూనివర్సిటీలో చదువుకునే రోజుల్లో కొంతమంది మహిళా పోలీసు సిబ్బంది వారి యూనివర్సిటీ వద్దకు వచ్చి వారికి సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ వంటి వాటిపై అవగాహన కల్పిస్తూ వారి భద్రతకు భరోసా కల్పించడం వలన వారు ధైర్యంగా కాలేజీకి వెళ్లి చదువుకునేవారని, మళ్లీ ఇప్పుడు తాను పని చేస్తున్న జిల్లాలో మహిళల భద్రత కొరకు ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందని, శక్తి టీమ్ కొరకు ప్రత్యేకంగా నియమించబడిన సిబ్బంది మహిళా భద్రత కొరకు తమ వంతు కృషి చేయాలని, అన్నీ సందర్భాలలోనూ చురుకుగా వ్యవహరిస్తూ తమ పనికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ బి. సత్యనారాయణ , బందరు డిఎస్పి ఎండి. అబ్దుల్ సుభాన్ , ఏఆర్ డిఎస్పి వేంకటేశ్వర రావు , సర్కిల్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఇతర అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## తిరుమలలో వైభవంగా పుష్పాలు ఊరేగింపు



**తిరుమల, నవంబర్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)** తిరుమల శ్రీవారి ఆలయంలో కార్తీక మాసం శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని నిర్వహించే పుష్పయాగానికి అవసరమైన పుష్పాల ఊరేగింపు శనివారం తిరుమలలో ఘనంగా జరిగింది. తిరుమలలోని కల్యాణవేదిక వద్ద గల ఉద్యానవన విభాగంలో ముందుగా పుష్పాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీటీడీ అడిషనల్ ఈవో సి. హెచ్. వెంకయ్య చౌదరి, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, ఉద్యానవన విభాగం డెప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, ఉద్యానవన సిబ్బంది, శ్రీవారి సేవకులు కలిసి పుష్పాలను ఊరేగింపుగా శ్రీవారి ఆలయం వరకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా అడిషనల్ ఈవో శ్రీ సి. హెచ్. వెంకయ్య చౌదరి మీడియాతో మాట్లాడుతూ శ్రీవారి పుష్పయాగానికి శుక్రవారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించినట్లు తెలిపారు. శ్రీవారి ఆలయంలో శనివారం ఉదయం 9 నుండి 11 గంటల నడుమ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామివారికి వేడుకగా స్నపన తిరుమంజనం జరిగిందని చెప్పారు. మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు శోభాయమానంగా పుష్పయాగం జరుగుతుందన్నారు. ఇందుకోసం 17 రకాల పుష్పాలు, 6 రకాల పత్రాలను వినియోగిస్తామని చెప్పారు. తమిళనాడు నుంచి ఐదు టన్నులు, కర్ణాటక నుంచి రెండు టన్నులు, ఆంధ్రప్రదేశ్ నుండి రెండు టన్నులు కలిపి మొత్తం 9 టన్నుల పుష్పాలను దాతలు విరాళంగా అందించారని వెల్లడించారు.

## కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే

**హైదరాబాద్, నవంబర్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)** రేవంత్ సర్కార్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వే కొనసాగతుంది. ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి పూర్తి కుటుంబ సభ్యుల వివరాలను సేకరిస్తారు. ఇప్పటికే మూడు రోజుల పాటు స్టిక్కరింగ్ ప్రాసెస్ పూర్తి చేశారు. సర్వేకు సంబంధించిన వివరాను సైతం ప్రాణాళిక శాఖ వెల్లడించింది. ఇందులో భాగంగా కుల, సామాజిక, విద్య, ఉపాధి తదితర వివరాలను అడిగి నమోదు చేసుకుంటారు. నిజానికి నవంబర్ 6 నుండి సర్వే ప్రారంభం కావాల్సి ఉన్నప్పటికీ మొదట స్టిక్కరింగ్ చేశారు. అధికారికంగా నేటి నుండే సర్వే ప్రారంభం కానుంది. సమగ్ర కుటుంబ సర్వే కోసం ఇతర ప్రాంతాల్లో నివాసం ఉండేవారంతా స్వగ్రామాలకు వెళ్లాలా వద్దా అనే డైలమాలో ఉన్నారు. దీంతో వారు ఉన్నచోటునే వివరాలను వెల్లడించాలని ప్రణాళికశాఖ స్పష్టం చేసింది. ఆధార్ కార్డులో ఉన్న వివరాల ఆధారంగానే సర్వే జరుగుతుందని తెలిపింది. అంతేకాకుండా ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటికి వస్తారని వారు అడిగిన వివరాలు చెబితే సరిపోతుందని చెప్పింది.

# సమగ్ర కుటుంబ సర్వే ను వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ నవంబర్ 9(వార్తా ప్రభ)** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రభుత్వ సూచనల ప్రకారం వేగవంతం చేయాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. జిల్లాలోని కురవి మండలం అయ్యగారి పల్లి గ్రామంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, కురవి మండల కేంద్రంలో ఇంటింటి కుటుంబ సర్వే, స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు శనివారం ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని ప్రజలకు సూచించారు, సర్వే చేసే ఎన్యుమినేటర్స్ ప్రభుత్వం సూచించిన నమూనా ప్రకారం ఖచ్చితమైన సమాచారం సేకరించాలని, విధులలో ఎలాంటి అలసత్వం వహించకుండా సర్వే నిర్వహించాలన్నారు,జిల్లావ్యాప్తంగా 4, మున్సిపల్ పరిధిలు ,18 మండలాలు సర్వే కోసం (1884) మంది ఎన్యుమినేటర్స్, (186) మంది సూపర్వైజర్లు, (18) మండలాలకు జిల్లాస్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించి పారదర్శకంగా, వేగంగా, ప్రభుత్వ సూచనల ప్రకారం సర్వేను నిర్వహించుటకు పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామన్నారు,గత మూడు రోజులుగా హౌసింగ్ స్టిక్కరింగ్ పూర్తి చేశామని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా చర్యలు తీసుకొని రోజువారి నివేదికలు తెప్పించడం జరుగుతుందని అన్నారు, సర్వే చేసిన రికార్డులను అత్యంత జాగ్రత్తగా భద్రపరచడం జరుగుతుందన్నారు,రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు జిల్లాలో స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, మార్పులు చేర్పులు తదితర అంశాల కోసం అన్ని పోలింగ్ కేంద్రాలలో బూతులు అధికారులు సిద్ధంగా ఉంటారని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో కురవి ప్రత్యేక అధికారి బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, తహసిల్దార్ సునీల్ రెడ్డి, ఎంపీడీవో వీరబాబు, తదితరులు ఉన్నారు.

# గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ అమలు!!

- ఫిర్యాదుల విషయంలో వెంటనే స్పందించి విచారణ చేపట్టాలి
- విలేజ్ పోలీస్ అధికారులు తరచూ గ్రామాల్లో పర్యటించాలి
- రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్



**పెద్దపల్లి/ రామగుండం: నవంబర్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)** గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్. ఈ మేరకు శనివారం పెద్దపల్లి డివిజన్ పరిధిలోని మంథని ముత్తారం పోలీస్ స్టేషన్ తనిఖీ చేపట్టారు సిపి. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ లోని సిబ్బంది ఆరోగ్య పరిస్థితులు, సేష్టన్‌లో నమోదవున్న కేసుల వివరాలు సీపీ ఆడిగి తెలుసుకున్నారు. ఏమైన ఇబ్బందులు ఉంటే సత్వరమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సీపీ ఆదేశించారు. స్టేషన్‌లోని 5ఎస్ విధానం, కోర్టు డ్యూటీ రికార్డు పరిశీలించి హెచ్ఆర్ ఎంఎస్ విధానం అమలును అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలి అని సిబ్బందికి సూచనలు చేశారు. విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండి, గ్రామాల్లో తరచూ పర్యటించాలన్నారు. బ్లూ కోట్స్ సిబ్బంది డయల్ 100 కాల్ రాగానే వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని సమస్యలు పరిష్కరించాలని, రాత్రి సమయాల్లో విధులు నిర్వర్తించే బ్లూ కోట్స్, పెట్రో కార్ సిబ్బంది పోలీస్‌స్టేషన్ పరిధిలోని పాత నేరస్తులు, అనుమానితులు, రౌడీ షీటర్లపై నిఘాను ఉంచాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై ,అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచుతూ కట్టడి చేయాలని సూచించారు. తనిఖీ నేపథ్యంలో మంథని సీఐ రాజు, ఎస్సై నరేష్ రికార్డులను సీపీకి అందజేశారు.



# శస్త్ర చికిత్స వికటించి మహిళ మృతి...

- అనర్హత వైద్యుడి నిర్వాకం....
- కొండపల్లి మాతా నర్సింగ్ హోంలో ఘటన
- ప్రాణం ఖరీదు రూ.10 లక్షలు గా.. పోలీసుల పంచాయితీ




**ఇబ్రహీంపట్నం, నవంబర్ 9 (వార్తా ప్రభ ప్రతినిధి):–** శస్త్ర చికిత్స వికటించి ఒక నిండు ప్రాణం బలైంది. ఈ సంఘటన కొండపల్లి పట్టణంలోని మాతా నర్సింగ్ హోంలో శుక్రవారం రాత్రి జరిగింది. చందర్లపాడు మండలం కాంద్రపాడు గ్రామానికి చెందిన దూలం మాధవి (25) గత కొంతకాలంగా కడుపు నొప్పితో బాధపడుతూ కొండపల్లి మాతా నర్సింగ్ హోంలో చికిత్స పొందుతోంది. స్కానింగ్ రిపోర్ట్ ఆధారంగా కడుపులో కణితి ఉండటంతో వైద్యుడు శస్త్ర చికిత్స చేయాలని చెప్పారు. దీంతో మహిళ బంధువులు శస్త్ర చికిత్స చేయాలని కోరారు. వైద్యుడు శస్త్ర చికిత్స చేయగా వికటించి మహిళ స్పృహ కోల్పోయి ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లింది. వైద్యుడు ఎమర్జెన్సీ కేసుగా పరిగణించి హుటాహుటిన విజయవాడ ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించాలని సూచించారు. దీంతో మహిళ బంధువులు గొల్లపూడి ఆంధ్రా హాస్పిటల్ కు తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే మహిళ మృతి చెందినట్లు నిర్ధారించారు. ఫోన్ లో ఫిర్యాదు అందుకున్న ఇబ్రహీంపట్నం పోలీసులు ఆంధ్రా హాస్పిటల్ కు చేరుకున్నారు. కాగా ఈ ఘటనపై ఎలాంటి కేసు నమోదు కాకుండా ఆంధ్రా హాస్పిటల్ లో అర్ధరాత్రి పోలీసుల సమక్షంలో పంచాయితీ జరిగింది. రూ.5 లక్షలు చెల్లించేందుకు కొండపల్లి మాతా నర్సింగ్ హోం వైద్యుడు ముందుకు రాగా మృతురాలి బంధువులు అంగీకరించలేదు. గట్టిగా పట్టుబట్టి ఆందోళన చేయడంతో మహిళ ప్రాణం ఖరీదు రూ.10 లక్షలుగా నిర్ణయించి ఆ వైద్యుడు రాజీ కుదుర్చుకున్నట్లు సమాచారం. అనంతరం మహిళ బంధువులు ఆమె మృతదేహాన్ని తీసుకుని వెళ్లిపోయారు.

# "పరిశ్రమల స్థాపనతో ఉపాధి " ఎమ్మెల్యే మందుల సామెల్



**అడ్డగూడూరు: నవంబర్ 9 ( వార్త ప్రభ)** పరిశ్రమల స్థాపనతో నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెలు అన్నారు. శనివారం డీ.రేపాక గ్రామంలో పరిశ్రమల స్థాపనకై పలు కంపెనీల ప్రతినిధులతో కలిసి సర్వే నెంబర్లు గల భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో పరిశ్రమల ఏర్పాటు చేసి స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోలేబోయిన లింగయ్య యాదవ్, ఇటికాల చిరంజీవి, పిఎసిఎస్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, ఎమర్జింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా స్టార్ట్ అప్ ఎంటర్ప్రైజెస్ నేషనల్ చైర్మన్ వెంకట్, డి రాపాక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చిప్పలపల్లి పరిశు రాములు, లింగాల నర్సిరెడ్డి, బాలెంల విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు

## విమానాశ్రయంలో గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డకు ఘన స్వాగతం





**గన్నవరం నవంబర్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)** అమెరికా పర్యటనను విజయవంతంగా ముగించుకుని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ శనివారం గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం కు చేరుకున్నారు . గన్నవరం విమానాశ్రయం కు చేరుకున్న ఆయనకు కూటమి నేతలు,తెలుగు యువత, టీడీపీ నేతలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శాసనసభ్యులు యార్లగడ్డకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చాలు , శాలువా లతో సత్కరించి అభినందనలు తెలిపారు . 15 రోజుల పాటు అమెరికాలో పర్యటించిన ఆయన పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామికవేత్తలను , పలువురు ఎన్ఆర్ఐలను కోరారు . గన్నవరం ప్రజలు తన మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెడుతానని యార్లగడ్డ స్పష్టం చేశారు . విమానాశ్రయం నుండి నేరుగా కారులో నివాసానికి చేరుకున్నారు . ఈ కార్యక్రమం లో తెలుగుదేశం , భారతీయ జనతా పార్టీ , జనసేన నాయకులు , కార్యకర్తలు , తెలుగు యువత , యార్లగడ్డ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్ సి వర్గీ కరణ అమలుకు అసెంబ్లీలో ఆమోద ఆర్డినెన్స్ తెలపాలి

**దండు వీరయ్య మాదిగ**



**గన్నవరం, నవంబర్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)** రాష్ట్ర అరుంధతి మహిళా అధ్యక్షురాలు కొమ్మని కవిత ఆధ్వర్యంలో ఎమ్ ఆర్ పి ఎస్ సభా సమీక్ష ఏర్పాటు చేశారు. ఈ సభకు ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎమ్ ఆర్ పి ఎస్ అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ లోని షెడ్యూలు కులాల వర్గీకరణ ఉద్యమం 30 సంవత్సరములు గడిచింది. మాదిగ ఉపకులాలకు రాజ్యాంగపరమైన రిజర్వేషన్ ఫలాలు వారి జనాభా దామాషా ప్రకారం రావటం లేదు. 2000 నుండి 2004 వరకు గతంలో వర్గీకరణ అమలైనందున కొంతమేర న్యాయం జరిగింది. 2004లో సుప్రీంకోర్టు వర్గీకరణ రద్దు చేయడంతో, మాదిగ ఉపకులాలు నిరుద్యోగ సమస్యలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇటీవల అనగా 1-08-2024న సుప్రీంకోర్టు వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉన్నదని ఏడుగురు కలిసిన న్యాయమూర్తుల ధర్మాసనం తీర్పునిచ్చింది. సదరు తీర్పు అమలుకు శాసనసభలో ఆమోదం తెలిపి ఆర్డినెన్స్ జారీ చేయాలి అని అన్నారు. అంతే కాకుండా దళితులకు విదేశీ విద్యకు ప్రత్యేక నిధులు కేటాయించాలి అని, దళితులకు ప్రభుత్వం ఇచ్చిన భూములను పెద్దలనుండి కాపాడి %బూ% 1977 యాక్ట్ ప్రకారం వీరి భూములు వీరికి తిరిగి అప్పచెప్పాలి అని, ఒక ఐఏఎస్ అధికారి చేత ఎంక్వైరీ చేయించాలి అని, నవంబర్ 11 నుంచి 20 వరకు రాష్ట్రం లో అన్ని జిల్లాల కలెక్టరేట్ లందు ధర్నా చేస్తున్నట్లు వీరయ్య మాదిగ తెలిపారు. కొమ్మని కవిత మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులను, హత్యలను,అత్యాచారాలను అరికట్టడానికి ప్రతి నియోజకవర్గంలో ఒక మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసి కఠినంగా ఉండాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు బొకినాల సాంబశివరావు,చేరుకూరు సుజాత, ఉచ్చుల రమాదేవి తదితరులు పాల్గొన్నారు

## సదర్ వేడుకల్లో పాల్గొన్న మైనంపల్లి హనుమంతరావు



**మల్కాజిగిరి :నవంబర్ 9 ( వార్త ప్రభ)** వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని సంతోషిమానగర్ లో సదర్ వేడుకల్లో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బర్ల నరేష్ యాదవ్, కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, వెంకటేష్ యాదవ్, జీ ఎన్ వీ సతీష్ కుమార్, ఎస్ ఆర్ ప్రసాద్, సంతోష్ రాందాస్, వినోద్ యాదవ్, వెంకటేశ్వర్ రావు, రఘు యాదవ్,సందీప్ గౌడ్, సంపత్ గౌడ్, చరణ్ జిత్ గౌడ్, ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు పౌష్టికాహార సమతుల్యత కాపాడుకోవాలి - డాక్టర్ చప్పిడి



**కాజులూరు,నవంబర్ 9 (వార్తాప్రభ) :** గర్భిణీ స్త్రీలు పౌష్టికాహార సమతుల్యత కాపాడుకోవాలని మంచి పౌష్టికాహారం తీసుకోవాలని తెలుగుదేశం రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ అలై డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కాజులూరు మండలం గొల్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అలయన్స్ క్లబ్ ఆఫ్ గొల్లపాలెం లీలా కళ్యాణి సాధన క్లబ్ అధ్యక్షులు అలై పుష్పలత గర్భిణీ స్త్రీలకు, పౌష్టికాహార పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా అలయన్స్ గవర్నర్ వనుం శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి నెల క్రమం తప్పకుండా ఆసుపత్రికి వచ్చి చూపించుకోవాలని చిన్నచిన్న వ్యాయామాలు కూడా చేయాలని చెప్పారు. ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఎన్.సౌజన్య మాట్లాడుతూ మనకి అందుబాటులో ఉండే మునగాకు తోటకూర గుడ్లు మొదలగు పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరు తీసుకోవాలని తెలియజేశారు. గొల్లపాలెం పీహెచ్ సీ డాక్టర్ సౌజన్య, ఎంపీ హెచ్ ఇవో వైకుంఠరావు గొల్లపాలెం పీహెచ్సి ఎంపీ హెచ్ (ఎం.)శ్యామ్యూల్ ఎంపీఎల్ హెచ్ పీ లు, ఎఎన్ఎం లు హెల్త్ అసిస్టెంట్స్ మేల్ ఆశాలు లీలా కళ్యాణి సాధన గొల్లపాలెం క్లబ్ అధ్యక్షురాలు సలాది పుష్పావతి ,నున్నా వెంకటేశ్వర్రావు,బోలా సురేష్ బాబు, పబ్బినీడి లక్ష్మీ, ఈలి లక్ష్మి, దంగేటి సత్తిబాబు, శ్రీ పద్మా రామ్, అధ్యక్షులు పెంకె శివకుమార్, కోశాధికారి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రయోగాత్మక బోధనలో వినీల్ దిట్ట - ఎం.శ్రీనివాస్ వినీల్



**కాకినాడ,నవంబర్ 9 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ ప్రతిభా పురస్కారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కాండ్రేగుల నందు పనిచేస్తున్న భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయులు, జిల్లా సైన్స్ అధికారి మైలపల్లి శ్రీనివాస్ వినీల్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ ప్రతిభా పురస్కారానికి ఎంపిక చేసారు. మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల, శీలలంక, కాజులూరు మండలం నందు అక్టోబర్ 17, 2002లో ఉపాధ్యాయ వృత్తిలో సెకండరీ గ్రేడ్ టీచర్ ఉద్యోగంలో చేరారు. 2005లో స్కూల్ అసిస్టెంట్ (భౌతిక రసాయన శాస్త్రం) గా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కాజులూరు నందు చేరారు. మొదటి నుంచి సైన్స్ ప్రయోగాలపై ప్రత్యేక శిక్షణను ఇచ్చేవారు. విద్యార్థులను సైన్స్ ప్రదర్శనలలో పాల్గొనేలా శిక్షణను ఇచ్చి జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలలో అనేక విజయాలు సాధించారు. 2021ను జిల్లా సైన్స్ అధికారి గా చేస్తు జిల్లాలో ఇన్ స్పైర్, జిల్లా స్థాయి విజ్ఞాన ప్రదర్శనలు,వివిధ సైన్స్ దినోత్సవలను విజయవంతంగా నిర్వహిస్తు అందరి మన్నలను పొందుతున్నారు. ఇన్ స్పైర్ నందు జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రాజెక్టులుగా ఎంపికకావడనికి చక్కటి మార్గదర్శకం చేయడం జరుగుతుంది. విద్యార్థులకు సామాజిక అవగాహన అంశలపై అవగాహన కల్పించడంలో దిట్ట. తమ వినూత్న బోధనా రీతులతో విద్యార్థులకు బోధించడమే గాక, డిజిటల్ కంటెంట్ రూపకల్పన, ఎనర్జైజింగ్ టెక్స్ బుక్స్ కార్యక్రమం నందు క్యూఆర్ కోడ్స్ రూపకల్పన, విద్యార్థులకు సరళమైన భాషలో సులభతరంగా ఉన్న మెటీరియల్ రూపకల్పన చేసి అందించడంలో అమోఘమైన నైపుణ్యం కలవారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే అన్ని రకాల శిక్షణా కార్యక్రమాలు రూపొందించడంలో ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ, కరదీపికల తయారీ సిద్ధహస్తులు. పాఠ్యపుస్తక రచయితగా మంచి గుర్తింపు పొందారు. అర్హత,పట్టుదల కలిగి, నిత్యకృషీవలుడైన వినీల్ కు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ ప్రతిభ పురస్కారం రావడం చాలా గర్వించదగిన విషయం. ఈ సందర్భంగా ప్రాంతీయ సంయుక్త సంచాలకులు జి.నాగమణి, జిల్లా విద్యాశాఖధికారి పిల్లి రమేష్,ఉప విద్యాశాఖదికారి నాయుడు వెంకటేశ్వర రావు,జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు అబినందనలు తెలియజేసారు.

## రోలర్ హాకీలో 'కృష్ణచైతన్య' విద్యార్థుల ప్రతిభ




**మంగళగిరి,నవంబర్ 9 (వార్తాప్రభ) :** రోలర్ హాకీలో 'కృష్ణచైతన్య' విద్యార్థుల తమ ప్రతిభ చూపారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని స్కేటింగ్ రింక్‌లో ఈనెల 6 నుంచి 8వ తేదీ వరకు జరిగిన రోలర్ హాకీ, ఇన్‌లైన్ హాకీ 36వ అంతర జిల్లాల చాంపియన్ షిప్ లో విజయవాడ కృష్ణలంకలోని కృష్ణచైతన్య ఇంగ్లీషుమీడియం హైస్కూ ల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. కోచ్ కబీర్ ఇచ్చిన ప్రోత్సాహం,శిక్షణతో పోటీల్లో పాల్గని బహుమతులు సాధించారు. జూనియర్స్ విభాగంలో కృష్ణచైతన్య హైస్కూల్ లో 10వ తరగతి చదువుతున్న రామిశెట్టి తేజ హర్ష మొదటి స్థానంలో నిలిచి గోల్డ్‌మెడల్‌ను అందుకున్నారు. అదే పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న రామిశెట్టి హశ్వంత్ దీపక్ ఇన్‌లైన్ హాకీ సబ్ జూనియర్స్ విభాగంలో కాంస్య పతకాన్ని సాధించాడు. జూనియర్స్ విభాగంలో యశ్వంత్, వినిన్, భాను, అల్మాస్, పార్థు, జారు, గణేష్ తదితరులు ఆడారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు డిసెంబర్ లో కోయంబత్తూరులో జరిగే జాతీయ స్థాయి రోలర్ హాకీ పోటీల్లో పాల్గంటారు. రోలర్ హాకీ, ఇన్‌లైన్ హాకీ పోటీల్లో ప్రతిభ కనబర్చిన రామిశెట్టి తేజ హర్ష, రామిశెట్టి హశ్వంత్ దీపక్‌లను కృష్ణచైతన్య ఇంగ్లీషు మీడియం హైస్కూల్ ప్రిన్సిపాల్ లకిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి అభినందించారు.

## రైతే రాజు : ఎమ్మెల్యే పులివర్తి నాని



**చంద్రగిరి,నవంబర్ 9 (వార్తాప్రభ) :** రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అన్నవిధాలుగా కృషి చేస్తున్నట్లు చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. శనివారం కమ్మకండ్రిగ సచివాలయం వద్దకు చేరుకున్న ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రాయితీతో వేరుశనగ విత్తనాల కాయల పంపిణీ కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంయల్ఏ నాని సభను ఉద్దేశించి మాట్లాడుతూ పెద్దాయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల అభ్యున్నతి కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. గత పాలకులు రాయితీ విత్తనాలు, ఎరువులు, సూక్ష్మ సేద్య పరికరాలు,వ్యవసాయ యంత్ర పరికరాలు ఇవ్వకుండ మొండి చేయి చూపారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అన్నీవిధాల రైతులకు సహాయ, సహకారం అందించడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. రాయితీ వేరుశెనగ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు సమస్యలతో కూడిన అర్జీలను ఎమ్మెల్యేకు అందించారు. అధికారులతో మాట్లాడి అప్పటికప్పుడే రైతుల సమస్యలను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీ నాయకులు, మహిళలు, యువత, రైతులు పాల్గొన్నారు.

## నూజివీడులో బాయ్స్ హాస్టల్స్ మెగా క్లీనింగ్ కార్యక్రమం



**నూజివీడు,నవంబర్ 9 (వార్తాప్రభ) :** ఈరోజు రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విద్యాలయం నూజివీడులో బాయ్స్ హాస్టల్స్ 150 మంది వర్కర్స్ తో మెగా క్లీనింగ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 150 మంది వర్కర్స్ విద్యార్థులకు హాస్టల్ రూముల్లో బూజు దులిపి, తుడిచి, ఫినాయిల్ తో క్లీనింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వంకు నిర్విరామంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని దగ్గరుండి విశ్వవిద్యాలయ రిజిస్టర్ మరియు నూజివీడు డైరెక్టర్ అయినటువంటి ఆచార్య ఎస్. అమరేంద్ర గారు, ఏవో డాక్టర్ లక్ష్మణ్ గారు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ వెల్ఫేర్ విభాగం విభాగం, హౌస్ కీపింగ్ సెక్యూరిటీ విభాగం, అదేవిధంగా సూపర్వైజర్లు కేర్ టేకర్లు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించినందుకు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఇటువంటి కార్యక్రమాల వలన పరిసరాలు ఎంతగానో పరిశుభ్రంగా ఉంటాయని ఆనందం వ్యక్తం చేయడం జరిగింది. ఇంతటి అద్భుత కార్యక్రమంలో నిర్వహించినందుకు అమరేంద్ర గారికి విశ్వవిద్యాలయ యాజమాన్యానికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన డాక్టర్ మొర్రి పిచ్చయ్య



**గిద్దలూరు,నవంబర్ 9 (వార్తాప్రభ) :** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,పొదిలికొండ పల్లెలో హిందీ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న డాక్టర్ మొర్రి.పిచ్చయ్యను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక చేసింది. వీరు యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ స్థాపించి తద్వారా తన వార్షిక వేతనంలో 20 శాతం డబ్బులను పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల విద్యాభివృద్ధికి మరియు పాఠశాల భౌతిక మౌలిక సదుపాయాలకు ఖర్చు చేస్తున్నారు. విద్యార్థులకు పోటీ పరీక్షల పట్ల అవగాహన కల్పించి జాతీయస్థాయి పోటీ పరీక్షలను వ్రాపిస్తున్నారు. 40 మంది విద్యార్థులు జాతీయ ఉపకార వేతనానికి ఎంపిక కావడంలో ప్రధానపాత్ర పోషించారు. హిందీ సబ్జెక్టులో ఎస్.ఆర్.పి, డి.ఆర్.పీ, కాంప్లెక్స్ సెక్రటరీగా, హిందీ పాఠ్య పుస్తకాల రచయితగా, కొశ్చన్ పేపర్ సెట్టింగ్ కార్యక్రమంలో, రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులకు, సెమినార్ మరియు వర్క్ షాపులకు హాజరవుతున్నారు. గత 15 సంవత్సరాల నుంచి 10.వ తరగతి హిందీ విషయంలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నారు. విద్యార్థులకు అత్యాధునిక బోధన ఉపకరణాలను ఉపయోగించి విద్యాబోధన చేస్తున్నారు. పాఠశాల విద్యార్థులకు సొంత నిధులతో రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు .ప్రభుత్వం అమలు చేయు కార్యక్రమాల్లో క్రియాశీలకంగా పాల్గొంటున్నారు. మార్కాపురం డివిజనల్ బయోమెట్రిక్ నోడల్ ఆఫీసర్, ఈ- హాజర్ మండల నోడల్ పర్సన్ గా, ఐఎఫ్పీ నోడల్ పర్సన్ గా, డీ.సీ.ఆర్ నోడల్ పర్సన్ గా, వి.సి.ఆర్ నోడల్ పర్సన్ గా , ఎన్. ఎమ్.ఎమ్. ఎస్ నోడల్ టీచర్ గా, మోటివేషనల్ స్పీకర్ గా, మండల మానిటరింగ్ టీం లీడర్ గా విధులు నిర్వర్తిస్తూ ఎంతోమంది ఉపాధ్యాయులకు మార్గదర్శకులుగా ఉంటున్నారు. తన వృత్తి ధర్మాన్ని పాటిస్తూ సమాజ సేవ మరియు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేస్తున్నారు. ప్రత్యేకంగా బాలికల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారు. పేరెంట్స్ కమిటీలో ఎక్స్- అఫిసియో మెంబర్ గా ఉంటూ పాఠశాల అభివృద్ధిలో కమిటీ సభ్యులు క్రియాశీలకంగా పాల్గొనే విధంగా చూస్తున్నారు. రెడ్ క్రాస్ మెంబర్ గా క్రియాశీలక పనులు చేస్తున్నారు. పాఠశాలలో స్కౌట్ అండ్ గైడ్ యూనిట్ స్థాపించి విద్యార్థులలో క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక సేవా , సాంస్కృతిక అంశాల పట్ల పూర్తి అవగాహన కల్పిస్తున్నారు. వీరి దగ్గర శిక్షణ పొందిన విద్యార్థులు హిందీ ఉపాధ్యాయులుగా, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగస్తులుగా పనిచేస్తున్నారు. వీరి సేవలు గుర్తించి జాతీయ మరియు రాష్ట్రస్థాయి స్వచ్ఛంద సంస్థలు చాలా అవార్డులను ప్రధానం చేసింది. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆచార్య, విశ్వగురు, సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత సాఫల్య అవార్డు, మహాత్మా గాంధీ పీస్ అవార్డ్, భారత్ రాజశ్రీ, మహాత్మ జ్యోతిరావు పూలే అవార్డ్, గురు బ్రహ్మ అవార్డు, మదర్ థెరిసా సేవా పురస్కార్, ఆదర్శ ఉపాధ్యాయ, గౌరవ డాక్టరేట్, సర్వేపల్లి పురస్కార్, ఆంధ్ర సేవారత్న పురస్కార్ మొదలైన అవార్డులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన డాక్టర్ మొర్రి. పిచ్చయ్య మాట్లాడుతూ తాను రాచర్ల మండలంలోని యడవల్లి గ్రామంలో పాఠశాల విద్య అభ్యసించే సమయంలో ఆనాటి ఉపాధ్యాయుల నైతిక విలువలతో కూడిన విద్యాబోధనే తాను టీచరుగా, సామాజిక సేవకుడిగా తీర్చిదిద్దిదని, తన గురువులందరినీ గుర్తు చేసుకున్నారు. ఈ అవార్డుకు అప్లై చేయించి, మార్గదర్శకత్వం ఇచ్చినటువంటి తన సహోపాధ్యాయులకు, మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవార్డు రావడం తనకు ఆనందాన్ని కలిగించిందని, తన బాధ్యతను పెంచిందన్నారు.

## ఉత్సాహంగా ఉల్లాసంగా స్వచ్ఛ సుందర చల్లపల్లి దశాబ్ది వేడుకలు..



**చల్లపల్లి/అవనిగడ్డ,నవంబర్ 9 (వార్తాప్రభ) :** స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమం రాష్ట్ర చరిత్ర లో నూతన అధ్యాయానికి దోహద పడిందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమం చేపట్టి పదేళ్లు పూర్తయిన సందర్భంగా శనివారం ఉదయం గ్రామంలో దశాబ్ది వేడుకలు ఘనంగా జరిగాయి. స్వచ్ఛ సుందర చల్లపల్లి కన్వీనర్లు డాక్టర్ డీ.ఆర్.కే.ప్రసాద్ – డాక్టర్ టీ.పద్మావతి ఆధ్వర్యంలో గంగులవారిపాలెం దారిలో హైవే వద్ద నూతనంగా నిర్మించిన స్వాగత మార్గాన్ని అతిథులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్.ఆర్.వై.ఎస్పీ జూనియర్ కళాశాల వద్ద నుంచి చల్లపల్లి గ్రామపంచాయతీ వరకు భారీ పాదయాత్ర, మానవహారం నిర్వహించారు. దారి పొడవునా డప్పు వాయిద్యాల నడుమ స్వచ్ఛ కార్యకర్తల, కళాకారుల ఆటపాటలతో సందడిగా ముందుకు సాగారు. ఈ సందర్భంగా స్వగృహ బాంకెట్ హాలులో జరిగిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ చల్లపల్లి రూపురేఖలు మార్చి దేశస్థాయిలో గర్వదాయకంగా నిలిపేందుకు డీఆర్కే దంపతుల, స్వచ్ఛ కార్యకర్తల శ్రమ కీలకమన్నారు. స్వచ్ఛమైన మనసు కలిగిన కార్యకర్తలు నిర్వహిస్తున్న అద్భుతమైన కార్యక్రమాన్ని గత టీడీపీ ప్రభుత్వ హయాంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లగా ఆయన డీఆర్కే దంపతులను విజయవాడకు ఆహ్వానించి సత్కరించారని, అనంతరం చల్లపల్లి వచ్చి స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమాలను తిలకించి డీఆర్కే బృందాన్ని అభినందించారని తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పరిపాలనలో స్వచ్ఛభారత్ కార్యక్రమాలకు సరైన ప్రోత్సాహం లభించలేదన్నారు. తాజా కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తొలినాళ్లలోనే మచిలీపట్నంలో జరిగిన స్వచ్ఛతే సేవ సభకు చంద్రబాబు డీఆర్కే దంపతులను ఆహ్వానించి సత్కరించారని తెలిపారు. త్వరలో స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమాన్ని తిలకించేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వచ్చే అవకాశం ఉందని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ప్రకటించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమం దేశంలో అనేక గ్రామాల్లో ప్రారంభమైనప్పటికీ సగర్వంగా తల ఎత్తుకొని చెప్పుకునే స్థాయిలో స్వచ్ఛ సేవలు కొనసాగిస్తున్న ఏకైక గ్రామం దేశం మొత్తంమీద చల్లపల్లి ఒకటే అన్నారు. సమాజాన్ని చైతన్య పరిచేందుకు ఈ కార్యక్రమం దోహదం చేస్తుందన్నారు. కోటానుకోట్లు గడించిన వారు ఎందరో ఉన్నా స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమం కోసం స్వచ్ఛందంగా విరాళాలు అందిస్తున్న ప్రతి ఒక్కరూ ఆదర్శప్రాయులు అన్నారు. పదేళ్ల క్రితం డాక్టర్ డీఆర్కే ప్రసాద్ ప్రారంభించిన స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమానికి డాక్టర్ పద్మావతి రాకతో స్వచ్ఛ సుందర చల్లపల్లిగా మారిందని, డాక్టర్ గురవారెడ్డి రాకతో పెనుమార్పు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో మరిన్ని మార్పులు తెచ్చేందుకు ప్రభుత్వపరంగా తమవంతు సంపూర్ణ సహకారం అందిస్తామని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ అన్నారు. శాంతా బయోటెక్ చైర్మన్ డాక్టర్ కె.వరప్రసాదరెడ్డి మాట్లాడుతూ అన్ని దానాల్లో గొప్పదైన సమయాన్ని దానం చేస్తూ, శ్రమదానం కూడా చేస్తూ ధర్మం నడిచే నాలుగు పాదాల్లో ఒకటైన శౌచము సాధించేందుకు శ్రమిస్తున్న స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తలు స్ఫూర్తిదాయకులు అన్నారు. హైదరాబాద్ కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ ఏవీ గురవారెడ్డి మాట్లాడుతూ ఉన్నత విలువలు కలిగిన డీఆర్కే ప్రసాద్ చేపట్టిన ఈ బృహత్కార్యాన్ని సాధించేందుకు సమిష్టి సహకారం అందిస్తున్న స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తలు ఆదర్శనీయులన్నారు. ఫలాపేక్ష లేకుండా సమయదానం శ్రమదానం చేస్తున్న స్వచ్ఛ కార్యకర్తలు అశ్విని దేవతలతో సమానం అన్నారు. చల్లపల్లిలో జరుగుతున్న స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమం గురించి తెలుసుకున్న ప్రముఖ దర్శకులు రాజమౌళి తండ్రి, రాజ్యసభ సభ్యులు విజయేంద్ర ప్రసాద్ తన ఎంపీ నిధుల నుంచి రూ.50 లక్షలు చల్లపల్లి అభివృద్ధికి కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. డాక్టర్ డీ.ఆర్.కే.ప్రసాద్ – డాక్టర్ టీ.పద్మావతి దంపతులు మాట్లాడుతూ స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమం నిర్వహణలో తమకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదములు తెలిపారు.

## 800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం.. కేసు నమోదు



**నూజివీడు,నవంబర్ 9 (వార్తాప్రభ) :** నూజివీడు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ నందు జరిపిన దాడులలో నూజివీడు మండలం, ఒగిరాల తండ లో జరిపిన దాడులలో 800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి కేసు నమోదు చేసినట్లు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఏ.మస్తానయ్య గారు తెలిపినారు. నూజివీడు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఆగిరిపల్లి, నూజివీడు ముసునూరు చాట్రాయి మండలంలో బెల్ట్ షాపులు నిర్వహించే వారి పైన, నాటు సారాయి తయారుచేసిన, అమ్మిన కలిగి ఉన్న నేరమని నాటు సారా తయారీకి ఉపయోగించే నల్ల బెల్లం సప్లై చేసే బెల్లం వ్యాపారుల పైన మరియు నాటు సారాయి తయారీకి ఉపయోగించే బెల్లపు ఊట కలిగి ఉన్న భూయజమానుల పైన కూడా కేసులను నమోదు చేస్తామని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఏ. మస్తానయ్య హెచ్చరించినారు.

## శలపాక బాధితులకు మంత్రి సుభాష్ పరామర్శ

● బాధితులకు న్యాయం, సాయం చేస్తామన్న మంత్రి



**కాజులూరు,నవంబర్ 9 (వార్తాప్రభ) :** గడిచిన దీపావళి రోజున శలపాకలో ముగ్గురు హత్యకు గురైన బాధిత కుటుంబాలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పరామర్శించారు. ఈ అమానుష ఘటనలో ముగ్గురు మృతి చెందగా ఒకరు తీవ్ర గాయాల పాలైన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో భర్తలను కోల్పోయి దీనస్థితిలో ఉన్న రెండు కుటుంబాలను మంత్రి సుభాష్ పరామర్శించి ధైర్యం చెప్పారు. ఘటనకు కారణమైన నిందితులకు శిక్ష పడేలా చట్టం తన పని తాను చేస్తుందని ధైర్యం కోల్పోవద్దని ఓదార్పు చెప్పారు. బాధితులకు ప్రభుత్వ పరంగా అందాల్సిన సహాయం పాటు,వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం అందించి ఆదుకుంటామన్నారు. మృతుడు బత్తుల రమేష్ కు 6 నెలల పసి బిడ్డ ఉన్నాడని తెలుసుకొని చలించిపోయిన మంత్రి సుభాష్ ఆ బిడ్డ పేరున కొంత సొమ్ము బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే బాధితురాలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. మరోసారి శలపాక గ్రామాన్ని సందర్శిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ప్రశాంతతకు మారుపేరైన పల్లెల్లో ఇలాంటి విషాదకర సంఘటన జరగటం విచారకరమన్నారు. హత్యలు జరిగిన కారణాలపై పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడామని,ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించామన్నారు. గ్రామంలో శాంతి, సామరస్యం పునరుద్దించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజలు ఐక్యమత్యంతో తమ జీవనం సాగించాలని కోరారు. కూటమి ప్రభుత్వ హయాంలో హింసాత్మక ఘటనలకు తావులేదని మంత్రి సుభాష్ అన్నారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవు అన్నారు. మంత్రి సుభాష్ వెంట కూటమి నాయకులు, పోలీసు అధికారులు ఉన్నారు.

## ఘనంగా తిరువూరు నియోజకవర్గ తెలుగుయువత కార్యదర్శి సుగ్గాల శ్రీకాంత్ జన్మదిన వేడుకలు..





**తిరువూరు,నవంబర్ 9 (వార్తాప్రభ) :** పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) కార్యాలయం (ఎన్టీఆర్ భవన్) నందు తెలుగుదేశం నాయకులు తిరువూరు నియోజకవర్గ తెలుగుయువత కార్యదర్శి సుగ్గాల శ్రీకాంత్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ముఖ్యఅతిథిగా పాల్గొనగా ఈ సందర్భంగా కేక్ కటింగ్ నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని).. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగు యువత నాయకులు పాల్గొన్ని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## గుండెపోటుతో వృద్ధురాలు మృతి



**కోడూరు, నవంబర్ 9 (వార్తాప్రభ) :** గుండెపోటుతో వృద్ధురాలు ఆకస్మికంగా మృతి చెందిన సంఘటన అవనిగడ్డ మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామంలో చోటుచేసుకుంది. శనివారం కోడూరు మండల పరిధిలోని పాలకాయ తిప్ప గ్రామానికి చెందిన చిలకలపూడి కృష్ణమ్మ(65) మాచవరం రామచంద్రాపురం గ్రామాల లో ఎండి చేపలు,ఎండి రొయ్యలు అమ్ముకోవడానికి వెళ్ళగా ఒక్కసారిగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందింది. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మోకాలి మార్పిడి విధానంపై ప్రత్యేక అవగాహన



**కాకినాడ,నవంబర్ 9 (వార్తాప్రభ) :** కాకినాడ ప్రభుత్వ సామాన్య హాస్పిటల్ లో శనివారం మోకాలి మార్పిడి విధానంపై శనివారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి సూచనల మేరకు ఆర్థోపెడిక్ ప్రొఫెసర్ డాక్టర్ ఎంపిఆర్.విఠల్ ఆధ్వర్యంలో ఆపరేషన్ థియేటర్లో గుంటూరుకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ బుచ్చిరెడ్డి , డాక్టర్.నరేందర్ రెడ్డి మోకాలి మార్పిడి శస్త్రచికిత్సను ప్రత్యక్ష ప్రసారం ద్వారా విజయవంతంగా నిర్వహించారు. అనంతరం వయస్సు రీత్యా మోకాళ్ళలో వచ్చే అరుగుదలు,ఆస్టియో, ఆర్థరైటిస్, సంబంధించిన కారణాలు,నివారణా మార్గాలు,చికిత్సలో వచ్చిన నూతన విధానాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ప్రముఖ వైద్యులు ఈ డాక్టర్ బుసిరెడ్డి నరేంద్ర, డాక్టర్ బి.పార్థ సారధి, డాక్టర్.ముఖర్జీ,డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్.పి అనిల్ బాబు, డాక్టర్.ఆదిత్య కృష్ణడాక్టర్ దక్షిణామూర్తి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు పీజీలు తదితరు వైద్యులు పాల్గొన్నారు.

## బస్సు డి వ్యక్తి మృతి



**కృత్తివెన్ను,నవంబర్ 9 (వార్తాప్రభ) :** మండలంలోని లక్ష్మీపురం 216 జాతీయ రహదారి నందు AP 37 TK 4263 అను నంబర్ గల మార్నింగ్ ట్రావెల్స్ బస్సు పల్లిపాలెం నుంచి లక్ష్మీపురం మీదుగా హైదరాబాద్ కు వెళ్ళుచుండగా ప్రమాదవశాత్తు పల్లిపాలెం గ్రామానికి చెందిన బస్వాని గోపాలస్వామి (55) సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో లక్ష్మీపురం నుంచి పల్లెపాలెం వైపునకు తన ఇంటికి వెళ్తుండగా 216 జాతీయ రహదారికి ప్రక్కనే పార్క్ చేయబడిన ఒక కారు ఓనర్ ఆ కారు యొక్క నాలుగు డోర్లను తెరిచి ఉంచడంతో వాటిని తప్పించుకుని ముందుకు వెళ్ళు క్రమంలో ఎదురుగా వస్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు ను గమనించని గోపాలస్వామి ఆ బస్సు కిందపడి తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందాడు. అతనికి ఇద్దరు సంతానం. అతనికి లక్ష్మీపురం లాకు ఏరియాలో పొలం ఉండగా ఆ పొలానికి ప్రతిరోజు ఉదయం మరియు సాయంత్రం ఇంటి వద్ద నుంచి అచటికి వెళ్లి వస్తూ ఉంటాడు. తన దినచర్యలో భాగంగా పల్లిపాలెం నుంచి తన పొలానికి లక్ష్మీపురం వెళ్లి తిరిగి ఇంటికి చేరే క్రమంలో ప్రైవేటు బస్సును ఢీకొని తనువు చాలించాడు. రోడ్డు ప్రమాద విషయం తెలుసుకున్న కృత్తివెన్ను ఎస్ఐ ఏ పైడి బాబు తన సిబ్బందితో సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకొని మృతదేహాన్ని మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# జోగి రమేష్ పై తెదేపా నాయకులు ఫైర్

● ఎమ్మెల్యే వసంత ను విమర్శించే స్థాయి జోగి కి లేదు:వుయ్యూరు ● కుంభకోణాలకు కేరాఫ్ అడ్రస్ జోగి రమేష్-విజయ్ బాబు ● జోగి రమేష్ మైలవరానికి చెల్లని రూపాయి-చిట్టిబాబు ● ఎమ్మెల్యే పార్టీ మారితేనేం...చరిత్ర సృష్టించారు-ఇందిరా ప్రియదర్శిని ● పెడనలో చెల్లకే పెనమలూరు వచ్చి ఘోరంగా ఓడిపోయావు-జంపాల






**మైలవరం,నవంబర్ 9 (వార్తాప్రభ) :** ఇబ్రహీంపట్నంలో మీడియా సమావేశం పెట్టి స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ను దూషించిన మాజీ మంత్రి జోగి రమేష్ పై మైలవరం నియోజకవర్గ తెదేపా నాయ కులు ఫైర్ అయ్యారు.మైలవరం టీడీపీ కార్యాల యంలో శనివారం ఆ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. మైలవరం ఏఎంసీ మాజీ మాజీ చైర్మన్ వుయ్యూరు వెంకట నరసింహారావు మాట్లాడుతూ మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ను విమర్శించే స్థాయి జోగి రమేష్ కు లేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు సంస్కారం లేకుండా మాట్లాడిన జోగి అధికారం కోల్పోయిన తర్వాత నీతి వాక్యాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. రాజకీయాలు, వ్యక్తిత్వాలు, సంస్కారం గురించి జోగి మాట్లాడుతుంటే దెయ్యా లు వేదాలు వల్లించినట్లు ఉందని విమర్శించారు.ఉద్యోగాలు ఇప్పిస్తానని సొంత సామాజిక వర్గానికి చెందిన వారి వద్ద డబ్బులు తీసుకున్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు.కలకొండ విజయ్ బాబు (రెడ్డిగూడెం విజయ్ బాబు) మాట్లాడుతూ జోగి రమేష్ చేసిన కుంభకోణాలకు అధికారులు కూడా సస్పెండ్ అయ్యారని అన్నారు. మైలవరం సీటు అమ్ముకొని పెడన వెళ్లిన జోగి రమేష్ స్థానిక మంత్రిగా ఈ మైలవరం నియోజకవర్గానికి ఒరగబె ట్టిందేమీలేదన్నారు. మంత్రి అయ్యాక అన్ని కుంభకోణాలేనని నందిగామ సురేష్ తో కలిసి తాడేపల్లి వద్ద గ్రావెల్ అమ్ముకో లేదా? అని ప్రశ్నించారు. మైలవరం వైసీపీ ఇంచార్జ్ గా ఆత్మీయ సమావేశం పెడితే ఎంతమంది వచ్చారో, ఎంతమంది ముఖ్య నాయకులు మీ వెంట ఉన్నారో అందరికీ తెలుసు అన్నా రు. మంత్రిగా పనిచేసిన జోగి రమేష్ దిగజారిపోయి మాట్లాడటం సిగ్గుచేటని విజయ్ బాబు అన్నారు.ఇబ్రహీంపట్నం మున్సిపల్ కౌన్సిలర్ చెన్నుబోయిన చిట్టిబాబు మాట్లా డుతూ జోగి రమేష్ మైలవరానికి చెల్లని రూపాయి అని ఎద్దేవా చేశారు. బీసీ ఎస్సీ,ఎస్టీ ల అండ తో రాజకీయాల్లోకి వచ్చిన జోగి రమేష్ రూపాయి తీసుకోకుండా ఏ ఒక్కరికైనా పని చేసి పెట్టారా? అని ప్రశ్నించారు. మైలవరం నియోజకవర్గ తరపున మరోసారి సీట్ ఇచ్చిన గెలిచే పరిస్థితి లేదన్నారు.మంత్రిగా పనిచేసిన జోగి రమేష్ ఇబ్రహీంపట్నం మండలానికి ఎన్ని నిధులు తీసుకొచ్చారో ప్రజలకు చెప్పాలన్నారు. విజయవాడ పార్లమెంటు తెలుగు మహిళా కార్యదర్శి అంకెం ఇందిరా ప్రియదర్శిని మాట్లాడు వైసీపీ నాయకులు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ను పార్టీ మారారని పదేపదే ఉచ్చరిస్తున్నారని, పార్టీ మారితేనేం మైలవరం నియోజకవర్గ చరిత్రలోనే ఆయన తిరుగులేని విజయాన్ని అందుకున్నారని,అదీ ఎమ్మెల్యే వసంత పై నియోజకవర్గ ప్రజలకు ఉన్న నమ్మకం అన్నారు.స్థానికుడునని చెప్పుకుంటున్న జోగి రమేష్ మైలవరం నియోజకవర్గాని కి ఏం చేశాడో చెప్పాలని ఆమె ప్రశ్నించా రు. వరదలు వచ్చి ప్రజలు నానా అవస్థలు పడుతుంటే వైసీపీ నాయకు లు ఏ ఒక్కరూ బయటకు రాలేదన్నారు. కనీసం ప్రజాప్రతినిధులుగా ఉన్న ఎంపీటీసీ లు, జడ్పీటీసీ లు ఎవరూ కూడా ప్రజలు పడుతున్న ఇబ్బందులు సూసింది లేదన్నారు. ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కంటిమీద కునుకు లేకుం డా వారం రోజులు పాటు నడుము లోతు నీళ్లలో తిరుగుతూ ప్రజలకు అవసరమైన సేవలు అందించారని కొనియారు.ఇప్పుడు జోగి రమేష్ వచ్చి ఉత్తమ కుమారులుగా మాట్లాడితే సరిపోదన్నారు. ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ పై జోగి రమేష్ అనవసరంగా నోరు పారేసుకుంటే ఊరుకునేది లేదని ఇందిరా ప్రియదర్శిని హెచ్చరించారు.ఈ సమావేశంలో తాతా పోతురాజు, మైలవరం తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్,మైలవరం సామాజిక ఆరోగ్య కేంద్రం చైర్మన్ చారుగుండ్ల ప్రసాద్,బొందలపాటి సుధాకర్,నెల్లూరు లీలా శ్రీనివాస్,ఇనుగంటి శోభన్ బాబు, పటా పంచల నరసింహారావు,పసుపులే టి రేణుకాదేవి స్థానిక టీడీపీ నాయకుల తోపాటు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి తెదేపా నాయకులు పాల్గొన్నారు.జంపాల సీతారామయ్య మాట్లాడుతూ జోగి రమేష్ పెడనలో చెల్లకే పెనమలూరు వచ్చి ఘోరంగా ఓడిపోయాడని అన్నారు. పొలంలో జోగి రమేష్ చేసిన అరాచకాలు అవినీతి గురించి అక్కడి ప్రజలను అడిగితే చెబుతారని అన్నారు.ఎలాంటి కొడుకును కన్నావమ్మ అని జగన్ గురించి మాట్లాడిన వ్యక్తి జోగి రమేష్ అని సీతారామయ్య విమర్శించారు.

# మాలల ఆత్మ గౌరవ సభ (వన సమారాధన) కార్యక్రమం నకు సంబంధించి వాల్ పోస్టర్ రిలీజ్

**నూజివీడు,నవంబర్ 9 (వార్తాప్రభ) :** ఏలూరు జిల్లా నూజివీడు లో 'శ్రీ శక్తి భవన్' నందు మాల యోధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 24 వ తారీఖు నిర్వహించబోయే మాలల ఆత్మ గౌరవ సభ (వన సమారాధన) కార్యక్రమం నకు సంబంధించి వాల్ పోస్టర్ రిలీజ్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ వాల్ పోస్టర్ రిలీజ్ కార్యక్రమంలో కోర్ కమిటీ సభ్యులు , సంఘ సభ్యులు అత్యధికంగా పాల్గొన్నారు . నవంబరు 24వ తారీకున జరగబోయే మాలల ఆత్మ గౌరవ సభ లో డా. బీఆర్ అంబేద్కర్ ముని మనవడు రాజా రత్న అంబేద్కర్ , మాజీ ఎంపీ జేవీ హర్ష కుమార్ , షాన్ రేంజర్ల రాజేష్ , హైకోర్టు లాయరు మరియు సమతా సైనిక దళ్ రాష్ట్ర అధ్యక్షులు పొలిటి ఉమామహేశ్వరరావు , మాల మహా సభ అధ్యక్షుడు మల్లెల వెంకట రావు , మహాసేన రాజేష్ , మాలల జేఏసీ ఉప్పులేటి దేవి ప్రసాద్ లు ముఖ్య అతిధులు గా హాజకానున్నారు. ఈ సందర్భం గా కోర్ కమిటీ సభ్యులు నత్తా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ మాల యోధుల సంక్షేమ సంఘం అనేది నూజివీడు నియోజకవర్గ స్థాయిలో పార్టీలకతీతంగా , వర్గాలకతీతంగా మాలలందరు కలిసి ఏర్పాటు చేసిన సంఘం అని ఈ సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 24 వ తేదీన ఆదివారం సాయంత్రం 4 గంటలకు మాలల ఆత్మ గౌరవ సభ (వన సమారాధన) ఏర్పాటు చేశామని తెలిపారు . ఈ సభ లో 5 డిమాండ్ల తో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలకు ఒక నివేదికను అందిస్తామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ , క్రీమిలేయర్ చట్టంపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు అనేది బాబాసాహెబ్ అంబేద్కర్ వ్రాసిన భారత రాజ్యాంగానికి విరుద్ధంగా ఉందని , ఏ ప్రాతిపదికన ఎస్సీ వర్గీకరణ ఆయా రాష్ట్రాలలో చేపట్టవచ్చు అని తీర్పు ఇచ్చింది . ఏటువంటి కులగణన చెయ్యకుండా ఎవరు వెనకబడి ఉన్నారో , ఎవరు అభివృద్ధి చెందినారో తెలియకుండా , మాదిగ లే వెనుకబడి ఉన్నారని ఊహించుకుని ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చు అనే తీర్పు పునః సమీక్షించాలని , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ తీర్పును పార్లమెంట్ ద్వారా నిలిపివేసి , వెంటనే కులగణన చేపట్టాలని డిమాండ్ చేసినారు . ఎస్సీ లకు ప్రైవేటు రంగంలో కూడా ఎస్సీ రిజర్వేషన్ల అమలు చెయ్యాలని , మరియు ప్రస్తుతం ఉన్న ఎస్సీ రిజర్వేషన్లు 15% శాతాన్ని ఎస్సీ జనాభా నిష్పత్తి ప్రకారం కనీసం 25% శాతానికి పెంచాలని




డిమాండ్ చేస్తున్నామని తెలియజేసినారు . కోర్ కమిటీ సభ్యులు గుడిమెళ్ళ కృష్ణం రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పార్టీలకతీతంగా ఈ సభలో పాల్గొనాలని కోరినారు. ఈ సంఘం మాలల ఐక్యత కోసం ఏర్పడిందని , మాలల హక్కులను కాపాడటం కోసం పని చేస్తుందని చెప్పారు . చేబత్తిన కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈ మాల యోధుల సంక్షేమ సంఘం మాలల యొక్క సంక్షేమం , మాలల విద్యాభ్యుద్ధి , ఉద్యోగాభిరుద్ధి కోసం అన్ని రంగాల్లో , అన్ని సమస్యల పరిష్కారం కోసం పని చేస్తుందని చెప్పినారు . అన్ని గ్రామాలు పర్యటించి గ్రామాల్లోని మాలల ఐక్యత , చైతన్యం కోసం ఈ సంఘం పని చేసి సఫలీకృతం అయిందని తెలియజేసినారు. పిల్లా చరణ్ మాట్లాడుతూ ఎస్సీ లను విడదీయడం చాలా దారుణం , ఇది కుట్ర అని వాపోయి-ంనారు . మన సభ ద్వారా మన ఐక్యతను , మన ఆత్మ గౌరవ పోరాట వాణి నీ ప్రభుత్వాలకు తెలియజెద్దాము అని తెలియజేసినారు. ఈ కార్యమంలో నాలుగు మండలాల మాల యోధుల కోర్ కమిటీ సభ్యులు , సంఘా సభ్యులు పాల్గొన్నారు . మోచెర్ల కృష్ణం రాజు , కాలి సురేష్ , బుర్రీ సుధాకర్ , పిలెం రామారావు , కాలి సుగునరావు , మొగదాటి జోజి బాబు , కొమ్మూరు జోషి , నక్కా రాము , కత్తుల కిషోర్ , బర్రె ఇళయ రాజా , జాలాది జయ సింహా , కొలవంటి ప్రేమ్ చంద్ , ప్రత్తి పాటి చిన్నప్ప , రెంటపల్లి రాజ్ కుమార్ , తురక మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు .

# పేకాట శిబిరం పై పోలీసులు దాడి

● జూదరుల నుంచి రూ.57,700 లు స్వాధీనం చేసుకున్న పోలీసులు

**మైలవరం ,నవంబర్ 9 (వార్తాప్రభ) :** మండల పరిధిలోని చంద్ర గూడెం గ్రామం శివారు మల్లయ్యకుంట చెరువు సమీపంలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై స్థానిక ఎస్ఐ సుధాకర్ పోలీస్ సిబ్బంది తో కలిసి దాడులు నిర్వహించారు.ఈ దాడులలో వివిధ గ్రామాలకు చెందిన 10 మంది



జూదరు లను అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ. 57,700 లు స్వాధీనం చేసుకున్న ట్లు పోలీసులు తెలిపారు.అదుపులోకి తీసుకున్న జూదరులను కోర్టులో హాజరు పర్చనున్నట్లు పోలీసులు తెలిపారు.

# గాయపడిని కార్మికుడికి 10వేలు అందజేసిన యూనియన్ నాయకులు

**గుడివాడ,నవంబర్ 9 (వార్తాప్రభ) :** ఇటీవల స్థానిక ఆటోనగర్‌లో పనిచేస్తున్న కె.శ్రీను షెడ్డులో కంటైనర్ పనిచేస్తున్న తమ్మిశెట్టి నరసింహారావుకు గాయం కావడంతో ది కృష్ణాజిల్లా ఇండస్ట్రియల్ & ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్, ఆటోనగర్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కార్మికుని కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని



అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు అబ్దుల్ హమీద్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కుద్దుస్, సిఐటియు పట్టణ కార్యదర్శి టి.లక్ష్మణరావు నాయకులు బొబ్బరపల్లి ఆంజనేయులు, ఎండి రషీద్‌బేగ్, ఎస్.ఎం మొహిద్దీన్‌బాషా, రెడ్డి నాగరాజు, మత్తి ఉపేంద్ర, వడ్లని గాంధీ, అన్నమనేడి వెంకటరమణలు పాల్గొన్నారు.

# గుడివాడ సబ్ డివిజన్ పరిధిలో విద్యుత్ అధికారలు తనీఖీలు



**గుడివాడ,నవంబర్ 9 (వార్తాప్రభ) :** విద్యుత్‌ను అనాధికారింగా ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని విద్యుత్ శాఖ విజిలెన్స్ సూపరిండెంట్ ఇంజనీర్ అల్ఫన్స్, విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్ వాసు, గుడివాడ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.బి శ్రీనివాసరావులు అన్నారు. శుక్రవారం స్థానిక ఏలూరు-రోడ్డులోని విద్యుత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో వారు మాట్లాడుతూ గుడివాడ టౌన్, సబ్ డివిజన్ పరిధిలోని నందివాడ మండలంలో తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. ఈ తనిఖీలలో గృహ, వాణిజ్య, ఆక్వా సర్వీస్‌లను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ తనిఖీలలో 287 ఆక్వా, 1513 గృహలు, 114 వాణిజ్య సర్వీసులలో 160 సర్వీసులు అదనపులోడు గుర్తించి 5,81,000/- జరిమానా విధించడం జరిగిందన్నారు. ఈ తనిఖీలో 5 మల్టిపుల్ సర్వీసులు గుర్తించడం జరిగింది.

# ఇంటింటి సర్వే లో యల్.బి.ఆర్.సి.ఈ విద్యార్థులు










**మైలవరం,నవంబర్ 9 (వార్తాప్రభ) :** ఉన్నత భారత్ అభయాన్ (యూ.బి. ఏ)కి సంబంధించి స్థానికి లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల తరుపున 5 గ్రామాలను దత్తత తీసుకో వడం జరిగిందని,అందులో భాగంగా శనివారం ఇంటింటి సర్వే మరియు గ్రామ సర్వే ను నిర్వహించడం జరిగింద ని కళాశాల ప్రిన్సిపల్ డా.కె.అప్పారావు తెలిపా రు.మైలవరం మండలం పరిధిలో చంద్రగూడెం, జంగాలపల్లి గ్రామాలలో 150 మంది యల్.బి. ఆర్.సి.ఈ విద్యార్థి ని,విద్యార్థులు ఈ సర్వే నిర్వ హించారని తెలిపారు.ఈ సర్వే లో కుటుంబ సభ్యుల యొక్క విద్య, వ్యాపార, వ్యవసాయ మరియు జీవనాధార సమాచారం సేకరించడం జరిగిందన్నా రు.ఈ వివరాలతో ఆ గ్రామ సమస్యలు తెలుసుకొని సమాచారం ను ఉన్నత భారత్ అభయాన్(యూ.బి. ఏ) పోర్టల్ లో అప్లోడ్ చేయడం జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలియజేశారు.ఈ కార్యక్రమా న్ని వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రమేష్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కళాశాల యన్.యస్.యస్.ప్రోగ్రాం ఆఫీసర్, ఉన్నత భారత్ అభయాన్ (యూ.బి. ఏ) కోఆర్డినేటర్ డా.బి.శివ హరి ప్రసాద్, ప్రోగ్రాం ఇంచార్జ్ అధికారి ఎల్.నరేంద్ర, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# పోస్టల్ శాఖలో సంక్షేమ పథకలకు అములుకు ఈ నెల 18 వరకు ప్రతేక ఖాతాలు - పోస్టల్ సూపర్‌డెంట్ అప్పారావు

**గుడివాడ,నవంబర్ 9 (వార్తాప్రభ) :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అదేశాలతో వివిధ సంక్షేమ పథకలను లబ్ధిదారులకు నేరుగా అందించేందుకు పోస్ట్ ఆఫీస్‌లో ప్రత్యేకమైన సేవలను అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు పోస్టల్ సూపర్‌డెంట్ చల్లా అప్పారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పోస్టల్ శాఖ సంయుక్తంగా వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు నేరుగా వారి ఖాతాలో డబ్బు జమ చేసేందుకు (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్సర్) నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా అనుసంధానించడం జరిగిందన్నారు. పోస్టల్ ఖాఖలో నూతనంగా ఖాతాలను అందించేందుకు ప్రత్యేకంగా క్యాంపులను నిర్వహించచున్నదన్నారు. పోస్టల్ శాఖ ఈ నెల 15వ తేది వరకు ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల కోసం గ్రామ, వార్డు సచివాలయంలో ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకు ద్వారా లబ్ధిదారులకు నూతన ఖాతాలను, పాత ఖాతాలను పునరుద్ధరించుట జరుగుతుందన్నారు. 18 సంవత్సరాలు దాటిన లబ్ధిదారులు అర్హులని, ఈ సదవకాశాన్ని ప్రజలు సద్వినియోగించుకోవాలని కోరారు.

# మోటూరులో గంగానమ్మ దేవస్థానం ప్రతేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే రావి



**గుడివాడ,నవంబర్ 9 (వార్తాప్రభ) :** గుడివాడ రూరల్ మండలంలోని మోటూరు గ్రామంలో శ్రీ గంగానమ్మ దేవస్థానం 15వ వార్షికోత్సవ సంబరాలలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అమ్మవారిని దర్శించుకుని ప్రతేక పూజాలు నిర్వహించి, అన్నసమరాధన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు వాసే మురళి, నాయకులు చీకటి శేషగిరిరావు, కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేత





**జి.కొండూరు,నవంబర్ 9 (వార్తాప్రభ) :** మండలంలోని మునగపాడు,సున్నంపాడు గ్రామాలలో ఇటీవల అనారోగ్యానికి గురై వైద్య చికిత్సలు చేయించుకున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం మంజూరు అయ్యింది.ఈ ఆర్థిక సాయం చెక్కులను మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ ఆదేశాలతో శుక్రవారం రాత్రి టీడీపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు పజ్జూరు రవికుమార్, లంక రామకృష్ణ వరప్రసాద్ మునగపా డు,సున్నంపాడు గ్రామాలకు వెళ్లి ఆయా గ్రామ నాయకులతో కలసి చెక్కులు అందజేశారు.మునగపాడు గ్రామానికి చెందిన పల్లపు నరసమ్మ కి రూ. 30,786 లు, సున్నంపాడు గ్రామానికి చెందిన వీరంశెట్టి సుగుణమ్మ కి రూ. 25,166 ల నగదు ను చెక్కుల రూపం లో మంజూరు కాగా నాయకులు లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అంద జేశారు.చెక్కుతోపాటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పంపిన లేఖ ను కూడా అందజేశారు.ఈ కార్యక్ర మంలో చిట్టెం వెంకటేశ్వరరావు ,యన్నం జనార్దన్ రెడ్డి, రామిశెట్టి శ్రీనివాసరావు, వేమా ప్రసాద్, మోదుగువరపు కృష్ణ , చీళ్ళ రమేష్, యర్రబోలు అనిల్,యర్ర బోలు మోహన్ రావు, రామిశెట్టి శ్రీనివాసరావు, ఎం.నాగేశ్వరరావు, ఎం. సాంబశివరావు ఎన్డీఏ కూటమి నాయకు లు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు జీతాలు వెంటనే చెల్లించాలి : ఏ.పి.ఎం.ఈ.యూ కార్యదర్శి సుబ్రహ్మణ్యం

**తిరుపతి,నవంబర్ 9 (వార్తాప్రభ) :** దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న వైద్య ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని శ్రీ వెంకటేశ్వర వైద్య కళాశాల యందు వైద్య ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన జాయింట్ సమావేశం నందు కళాశాల అధ్యక్షులు డాక్టర్ పి.ఏ చంద్రశేఖరన్ కు ఏ.పి.ఎం.ఈ.యూ కార్యదర్శి సుబ్రహ్మణ్యం



వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండవ శనివారం పని చేసిన ఉద్యోగులకు సీ.సీ.ఎల్ మంజూరు చేయాలని కోరారు. పెండింగ్ లో ఉన్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు జీతాలు వెంటనే చెల్లించాలని తెలిపారు. అంతర్గత బదిలీలు 6 నెలలకు ఒక సారి చేయరాదు, సమస్య ఉన్న వాటిని పరిస్కారం చేయాలి బదిలీ చేయవలసి వస్తే మెడికల్, సీనియారిటీ కి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.సాధారణ సెలవులు ఇబ్బంది లేకుండ మంజూరు చేయాలి , ల్యాబ్, ప్రాక్టికల్ కి కావలసిన కిట్స్, కెమికల్, మైక్రోస్కోప్స్ సర్వీస్ చేయాలి ,జూనియర్ అసిస్టెంట్ పదోన్నతులు కల్పించాలి అన్నారు. ఈ సమస్య లు పరిస్కారం చేస్తానని కళాశాల అధ్యక్షులు వారు తెలియ చేసారు. కార్యక్రమం లో ఎస్ వి వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ బి.ఎస్.ఎన్ మూర్తి, ఏ. పి మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి ఏ. గిరిబాబు,ఎన్ జి జి ఒ , జె.ఏసీ చైర్మన్ ఎస్. సురేష్ బాబు, ఏ. పి ఎం. ఈ యూ బ్రాంచ్ కార్యదర్శి కే సి సుబ్రహ్మణ్యం, కోశాధికారి బాలసుబ్రమణ్య , వైస్ ప్రెసిడెంట్ టి. శ్రీదేవి, భక్త వత్సలం, రాములమ్మ, సుమలత తదితరులు పాల్గొన్నారు.

# మహిళలచే ప్రత్యేక దీపాలంకరణ



**ఉటుకురు,నవంబర్ 9 (వార్తాప్రభ) :** గంపలగూడెం మండలంలోని ఊటుకూరు శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో కార్తీకమాసం సందర్భంగా మహిళలు శంఖు,చక్ర నామాల ఆకృతిలో ప్రమిదలు పేర్చి వొత్తులు వెలిగించారు అంతకుముందు ఆకాశదీపం వెలిగించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు ఆలయ కమిటీ,భక్తులు పాల్గొన్నారు

# గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ను కలిసిన ఏసీఏ అధ్యక్షుడు,ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)



**విజయవాడ,నవంబర్ 9 (వార్తాప్రభ) :** ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ శనివారం గవర్నర్ బంగ్లాలో గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ను కలిశారు. ఏసీఏ తరుపున గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ కు వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలోని పలు యూనివర్శిటీలో ఏసీఏ తరుపున క్రికెట్ మైదనాల అభివృద్ధి కొరకు అనుమతి ఇవ్వాల్సిందిగా వినతి పత్రంలో కోరటం జరిగింది. అలాగే ఏసీఏ రాష్ట్రంలో క్రికెట్ డెవలప్మెంట్ కోసం ఏలాంటి చర్యలు తీసుకోనుందనే విషయాలు ఏసీఏ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ వివరించారు. కేశినేని శివనాథ్ అభ్యర్ధన పై గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఏసీఏ సెక్రటరీ సానా సతీష్, కోశాధికారి దండమూడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

**మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) గారి కోర్టు : విజయవాడ**
**O.S. No. 121/2022**
Between:-
వల్లభనేని విజయ కుమార్ ... వాది
మరియు
మర్రిపూడి కొండలరావు ... ప్రతివాది
**ప్రతివాది :**
మర్రిపూడి కొండలరావు,
S/o. మాలకొండయ్య, హిందూ,
Aged about 44, అనంతసాగరం,
కందుకూరు మండలం, ప్రకాశం జిల్లా.
ఇందలి పైన తెలిపిన కేసులో మీరు ప్రతివాదిగా ఉన్నారు. మీరు పై కోర్టు నందు హాజరు నిమిత్తం ది. 06-12-2024వ తేదీనకు వాయిదా వేసి ఉన్నారు. కావున ప్రతివాది అయిన తమరు సదరు వాయిదా నాడు ఉదయం గం. 10-30 నిమిషాలకు స్వయంగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని హాజరై పైన తెలిపిన కేసులో మీ వాదన కొనసాగించగలరు. అట్లు కాని పక్షంలో పై కేసును మీ పరోక్షము నందు విచారించి తీర్మానింపబడును.
కేసు వాయిదా తేది : 06-12-2024
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వి. లక్ష్మీనారాయణ
అడ్వకేటు
సూర్యారావుపేట, విజయవాడ-2
ఫోన్ నెం. 9848536066.
9-11-2024

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188